


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 159 | సోమవారం 15 - 06 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028


## "రైల్లో మంటలు"'.. తప్పుడు ప్రచారంతో నలుగురు బలి..

మధ్యప్రదేశ్‌లో ఘోర విషాదం



# జలధార పనులకు జూన్ డెడ్‌లైన్..

## గొలుసుకట్టు చెరువులకు పెద్దపీట



గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యం

జూన్ నెలాఖరులోగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలన్న సీఎం చంద్రబాబు

నీటి సంరక్షణ పనుల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని పిలుపు

## ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన..

ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో పర్యటిస్తున్న ప్రధాని మోదీ

'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని ప్రారంభించిన మోదీ, మేక్రాన్

దేశంలో స్టార్టప్ వ్యవస్థ మరింత విస్తరిస్తుందన్న మోదీ

ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరపనున్న నేతలు



## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే



మీనాక్షి నటరాజన్‌పై రేవంత్ కుట్ర అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు

ఆమెకు రాజ్యసభ సీటు రాకుండా బీజేపీతో రేవంత్ కుమ్మక్కయ్యారని ఆరోపణ

కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శలు

ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని జోస్యం

ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు

## నేటి నుంచి కవిత సింగరేణి బాయిబాట



## అమరావతి పనులు ఆగలేదు.. జోరుగా సాగుతున్నాయి:



అమరావతి రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నాయన్న మంత్రి

పనులపై జరుగుతున్న విష ప్రచారాన్ని ఆపాలని హితవు

వర్షం వస్తే పనులు ఆగిపోతాయన్న వార్తలను ఖండించిన లోకేశ్

పనుల పురోగతిని చూపిస్తూ 'ఎక్స్' వేదికగా వీడియో విడుదల

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా, ఎక్కడా విరామం లేకుండా కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం...

పికప్ వ్యాన్ బావిలో పడి 8 మంది మృతి



మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లాలో ఘోర ప్రమాదం

ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వ్యాన్ అదుపుతప్పి బావిలో పడిన వైనం

ఈ దుర్ఘటనలో 8 మంది అక్కడికక్కడే మృతి

ఘటనా స్థలంలో సహాయక చర్యలు

ప్రమాదానికి గల కారణాలపై పోలీసుల దర్యాప్తు


మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. షోలాపూర్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ పికప్ వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 8 మంది మృతి చెందినట్లు పోలీసులు ఆదివారం వెల్లడించారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు.

## చుక్క రక్తం.. ఒక జీవితానికి వెలుగు: గవర్నర్

జూపల్లి ఓఎస్డీకి హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు



# గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



జ్ఞాన సముపార్జనలో గ్రంథాలయాల పాత్ర కీలకమని, విద్యార్థులు, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. శనివారం జిల్లాలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆవరణలో రూ.46 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన మొదటి అంతస్తు భవనాన్ని మంత్రి ప్రారంభించారు.

రూ.46 లక్షలతో నూతన భవనం ప్రారంభం..

బజార్‌హత్నూర్ రూ.39 లక్షల భవనానికి శంకుస్థాపన

మంత్రి జూపల్లి

# భారతీయ నావికుల మృతి

## ఈ బలహీన ప్రధాని దేశాన్ని కాపాడలేరంటూ రాహుల్ గాంధీ ఫైర్

హర్మూజ్ జలసంధిలో భారత నావికుల మృతిపై మోదీ సర్కార్‌ను నిలదీసిన రాహుల్ గాంధీ

అమెరికాకు ప్రభుత్వం దాసోహం అంటోందని తీవ్ర విమర్శలు

భారతీయుల మృతి పట్ల అమెరికాలో పశ్చాత్తాపం లేదని ఆవేదన

ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్

ప్రభుత్వ స్పందన బలహీనంగా ఉందని విపక్షాల ఆరోపణ



హర్మూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందించారు.

## ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన..

ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆదివారం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఉన్న చారిత్రక 'విల్లా కెర్లియోస్'ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు తేలికపాటి సంభాషణలో మునిగిపోయారు. విల్లాను కలియతిరుగుతూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు.విల్లా కెరిలోస్ అనేది 20వ శతాబ్దం ప్రారంభంలో నిర్మించిన ఒక అసాధారణమైన హౌస్ మ్యూజియం. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దానికి చెందిన ఒక ప్రాచీన గ్రీకు ఉన్నత కుటుంబ నివాసాన్ని నమూనాగా తీసుకుని, ఎంతో నిశితంగా ఆధునిక కాలంలో దీన్ని పునఃసృష్టించారు. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరా తీరంలో, నైస్ మరియు మొనాకో నగరాల మధ్య ఉన్న బ్యూలీ-సర్-మెర్ అనే ప్రాంతంలో ఈ విల్లా ఉంది. మధ్యధరా సముద్రానికి అభిముఖంగా ఒక రాతి ద్వీపకల్పంపై కొలువై ఉన్న ఈ భవనం, ప్రస్తుతం చారిత్రక కట్టడంగా వర్గీకరించబడింది. దీని యాజమాన్య హక్కులను 'ఇన్‌స్టిట్యూట్ డి ఫ్రాన్స్' కలిగి ఉంది.అంతకుముందు, నీస్‌లో జరిగిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని మోదీ, మేక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్‌లో సంస్కరణల వేగం తగ్గబోదని స్పష్టం చేశారు. దేశంలోని స్టార్టప్ వ్యవస్థ మరింత విస్తరణకు సిద్ధంగా ఉందన్నారు. గత 11-12 ఏళ్లలో బలమైన ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించుకున్నామని, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ప్రపంచ సవాళ్లకు సాంకేతిక పరిష్కారాలు అభివృద్ధి చేసేందుకు తమతో కలిసి పనిచేయాలని ప్రపంచ ఆవిష్కర్తలను ఆయన ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకావడం ఫ్రాన్స్‌కు ఎంతో గౌరవకారణమని అధ్యక్షుడు మేక్రాన్ అన్నారు. భారత నేతగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు మోదీని అభినందించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ పాత్రను ఆయన ప్రశంసించారు. అధ్యక్షుడు మేక్రాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ శనివారం ఫ్రాన్స్ చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్ష జరపనున్నారు. ఈ కార్యక్రమానికి ముందు మోదీ పలువురు ఇన్వెస్టర్లు, వెంచర్ క్యాపిటల్ అధిపతులతో కూడా సమావేశమయ్యారు.

## మీనాక్షి నటరాజన్‌కు వెన్నుపోటు పొడిచింది రేవంత్ రెడ్డే

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. సొంత పార్టీ నేత, రాహుల్ గాంధీకి సన్నిహితురాలైన మీనాక్షి నటరాజన్‌కు రేవంత్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని, ఆమెపై తప్పుడు కేసు బనాయించి వేధించారని విమర్శించారు. ఆమెకు మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ సీటు రాకుండా అడ్డుకునేందుకు బీజేపీతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు.ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి అవినీతి, భూ ఒప్పందాలపై మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారని, దీనికి ప్రతీకారంగానే హైదరాబాద్‌లో ఆమెపై తప్పుడు కేసు పెట్టించారని అన్నారు. సొంత పార్టీ నేతలనే వెన్నుపోటు పొడిచే నైజం రేవంత్ రెడ్డిదని ఆయన దుయ్యబట్టారు. హిట్లర్ తన ఆదర్శం అని సీఎం చెప్పడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పాలనను 'అట్టర్ ఫ్లాప్ సినిమా'గా అభివర్ణించిన కేటీఆర్, ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని, కనీసం 4,000 ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ప్రశ్నించారు. రూ.4,000 నిరుద్యోగ భృతి హామీని కూడా విస్మరించారని మండిపడ్డారు. కోటి మంది మహిళలను లక్షాధికారులను చేశామని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఖైరతాబాద్‌లో ఉపఎన్నిక రావడం ఖాయమని కేటీఆర్ జోస్యం చెప్పారు. ప్రజాతీర్పును ధిక్కరించి దానం నాగేందర్ కాంగ్రెస్‌లోకి ఫిరాయించడమే దీనికి కారణమని స్పష్టం చేశారు. జూన్ 25 నుంచి జరిగే ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, డిజిటల్ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం...

పోలీసులు అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం, మృతులంతా పండరీపూర్ తాలూకా రంజని గ్రామానికి చెందిన సాగర్ చౌగులే కుటుంబ సభ్యులు, బంధువులుగా గుర్తించారు. వీరంతా మాల్వాడ్‌లోని ఆలయంలో దర్శనం పూర్తిచేసుకుని తిరిగి తమ స్వగ్రామానికి వెళుతుండగా మాల్వాడ్-పండరీపూర్ మార్గంలో ఈ విషాదం జరిగింది. తాండూల్వాడి సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి బావిలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన బావికి ఎలాంటి రక్షణ గోడ లేకపోవడమే ఇంతటి ఘోరానికి ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై ఎన్సీపీ (శరద్ పవార్) ఎమ్మెల్యే రోహిత్ పవార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా పర్యవేక్షక మంత్రి జయకుమార్ గోర్ మాట్లాడుతూ.. బావికి రక్షణ గోడ లేకపోవడంపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక యంత్రాంగం సహాయక చర్యలను పర్యవేక్షిస్తోంది.

## భారతీయ నావికుల మృతి

అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా, వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు. "అమెరికా దాడుల్లో మన ముగ్గురు నావికులు చనిపోయి కొద్ది రోజులే అయింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు, క్షమాపణ లేదు. పైగా, మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. "అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదు" అన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే, దేశాన్ని అవమానించే వాళ్లే ఆయన నియంత్రణలో ఉన్నారు. అందుకే మన వాళ్లను చంపినా, మనల్ని అవమానించినా ఆయన మౌనంగా ఉండిపోతున్నారు. ఇది దేశ ప్రజలందరూ గమనించాలి" అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని పవన్ ఖేరా డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందన చాలా బలహీనంగా ఉందని, ఆయన కేవలం "ఇది సమర్థనీయం కాదు" అనడం సరికాదని అన్నారు. మరో నేత మనీశ్ తివారీ మాట్లాడుతూ, అమెరికా మంత్రి వ్యాఖ్యలు బెదిరింపుగా ఉన్నాయని, నావికుల మృతికి వారే కారణమన్నట్లుగా ఉన్నాయని ఆరోపించారు. మరోవైపు, ఈ ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అమెరికాతో మాట్లాడి, నావికుల మృతిపై తీవ్ర నిరసన తెలిపినట్లు వెల్లడించారు. వాణిజ్య నౌకలపై ప్రాణాంతక దాడులు సమర్థనీయం కాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై ప్రతిపక్షాలకు ప్రధాన అస్త్రంగా మారింది.

## చుక్క రక్తం.. ఒక జీవితానికి వెలుగు: గవర్నర్

రక్తదానం వైద్య సాయం మాత్రమే కాదని, మానవత్వానికి, సామాజిక బాధ్యతకు ప్రతీక అని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. మనం దానం చేసే రక్తంలోని ప్రతిచుక్క ఒక రోగికి జీవితంపై కొత్త ఆశను, జీవించే అవకాశాన్ని అందిస్తుందన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం లోక్‌భవన్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ అపరిచితుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చే స్వచ్ఛంద రక్తదాతలు నిజమైన హీరోలని కీర్తించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ విశిష్ట సేవలందించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెడ్‌క్రాస్ శాఖ చైర్మన్, మంత్రి జూపల్లి కృష్ణారావు ఓఎస్డీ రాజేశ్వర్‌రావుకు గవర్నర్ హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ 2026 అవార్డును అందజేశారు.రక్తదాన ఉద్యమాన్ని యువత పల్లెల వరకు తీసుకెళ్లాలని గవర్నర్ పిలుపునిచ్చారు. రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన ర్యాలీలో, రక్తదాన శిబిరంలో 2,500 మంది ఎన్సీసీ క్యాడెట్లు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

జ్ఞాన సముపార్జనలో గ్రంథాలయాల పాత్ర కీలకమని, విద్యార్థులు, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. శనివారం జిల్లాలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆవరణలో రూ.46 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన మొదటి అంతస్తు భవనాన్ని మంత్రి ప్రారంభించారు.అలాగే బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో రూ.39 లక్షల జ్ఞాన సముపార్జనలో గ్రంథాలయాల పాత్ర కీలకమని, విద్యార్థులు, యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. శనివారం జిల్లాలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ ఆవరణలో రూ.46 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన మొదటి అంతస్తు భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అలాగే బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో రూ.39 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రంథాలయ భవనంలోని సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రంథాలయాలు సమాజానికి జ్ఞాన కేంద్రాలుగా నిలుస్తాయని, ప్రజల్లో పఠనాసక్తి పెంపొందించేందుకు, గ్రంథాలయ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ అధికారులు,ప్రజాప్రతి నిధులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సోమవతి అమావాస్య

శివునికి సోమవారం అంటే చాలా ఇష్టం అన్న విషయం తెలిసిందే.అమావాస్య నాడు ఆయనను పూజిస్తే కూడా విశేష ఫలితం లభిస్తుందని చెబుతారు. ఇక సోమవారము అమావాస్య కలసి వచ్చే రోజే 'సోమవతి అమావాస్య'. శివారాధనకు ఇది ఒక విశిష్టమైన రోజు. మరి ఆ రోజు వెనుక ఉన్న కథ ఏమిటో, ఆనాడు ఏం చేయాలో పెద్దలు చెబుతున్న మాటలు విందాం.దక్షయజ్ఞం కథ అందరికీ తెలిసిందే ! తన అల్లుడైన శివుని అవమానించేందుకే దక్షుడు ఈ యజ్ఞాన్ని తలపెట్టాడు.అక్కడ తనకి చోటు లేదని శివుడు వారిస్తున్నా వినకుండా శివుని భార్య సతీదేవి ఆ యజ్ఞానికి వెళ్లింది. సతీదేవి తన కుమార్తె అన్న ఆలోచన కూడా లేకుండా దక్షుడు ఆమెని అవమానించాడు. ఆ అవమానాన్ని తట్టుకోలేని సతీదేవి తనని తాను దహించి వేసుకుంది. సతీదేవి మరణం గురించి విన్న శివుడు ఆగ్రహోదగ్రుడయ్యాడు. తన వెంట్రుకతో వీరభద్రుని సృష్టించాడు. ప్రమథ గణాలతో పాటుగా ఆ వీరభద్రుడు దక్షుని మీదకు దాడి చేశాడు.అక్కడ యజ్ఞానికి వచ్చిన వారందరినీ చితకబాదాడు. శివగణాల చేతిలో చావుదెబ్బలు తిన్నవారిలో చంద్రుడు కూడా ఉన్నాడు.. చంద్రుడు సాక్షాత్తు శివునికి తోడల్లుడు.అయినా శివుని అవమానించే కార్యక్రమంలో పాల్గొన్నందుకు తగిన శాస్తిని అనుభవించాడు. నిలువెల్లా గాయాలతో నిండిన చంద్రుడు వాటి బాధలకు తాళలేకపోయాడు.తనకు ఉపశమనం కలిగించమంటూ వెళ్లి ఆ పరమేశ్వరుని వేడుకున్నాడు.చంద్రుని బాధను చూసిన భోళాశంకరుని మనసు కరిగిపోయింది. రాబోయే సోమవారం నాడు అమావాస్య తిథి కూడా ఉన్నదనీ ఆ రోజున కనుక తనకు అభిషేకం చేస్తే చంద్రుని ఆరోగ్యవంతుడు అవుతాడని అభయమిచ్చాడు. శివుని సూచన మేరకు చంద్రుడు సోమవారం, అమావాస్య కలిసిన రోజున శివునికి అభిషేకం చేసి తన బాధల నుంచి విముక్తుడయ్యాడు. అప్పటి నుంచి సోమవారం నాడు వచ్చే అమావాస్యని 'సోమవతి అమావాస్య' పేరుతో పిలవడం జరుగుతోంది.. సోముడు అంటే చంద్రుడు అన్న అర్థం ఉంది. ఆ చంద్రుని ధరిస్తాడు కాబట్టి శివుని కూడా సోమేశ్వరుడు అని పిలుస్తారు. సోమవతి అమావాస్య రోజున శివునికి అభిషేకం చేస్తే విశేషమైన ఫలితం లభిస్తుందని చెబుతారు.. ఇందుకోసం తలార స్నానం చేసి శివుని పంచామృతాలతోనూ, జలంతోనూ అభిషేకించమని సూచిస్తారు.ఇలా అభిషేకించిన శివుని బిల్వపత్రాలతో పూజించి, శివ స్తోత్రాలతో కొలిస్తే.. సంపూర్ణ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు లభిస్తాయని నమ్మకం. ఓం నమఃశివాయ హరహర మహాదేవ

## నేటి మిథున సంక్రమణం విశిష్టత

నవగ్రహాలకు అధిపతి అయిన సూర్యభగవానుడు ప్రతినెలా ఒక రాశి నుంచి ఇంకో రాశిలోకి ప్రయాణిస్తుంటాడు. సూర్యుడు ఏ రాశిలోకి ప్రవేశిస్తే ఆ రాశి సంక్రమణంగా భావిస్తారు. జూన్ 15 వ తేదీ సోమవారం సూర్యుడు వృషభం నుంచి మిథున రాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా మిథున సంక్రమణ విశిష్టతను, ఆరోజు ఆచరించాల్సిన పుణ్యకార్యాలు గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

**మిథున సంక్రమణం అంటే?**సూర్యుడు వృషభం నుంచి మిథున రాశిలోకి వెళ్లే సందర్భంగా జరుపుకునే పండుగను దక్షిణ భారతదేశంలో మిథున సంక్రమణం అని పిలుస్తారు. హిందువులకు అత్యంత పవిత్రమైన దినాల్లో ఇది కూడా ఒకటి. ముఖ్యంగా ఒరిస్సా ప్రజలు ఈ రోజును 'రాజా పర్బ' అనే పేరుతో పెద్ద పండుగగా జరుపుకుంటారు. వారు ఈ రోజు నుంచి వ్యవసాయ సంవత్సరం ప్రారంభంగా భావిస్తూ ఉంటారు.

**మిథున సంక్రమణం ఎప్పుడు?** జూన్ 15 సోమవారం రోజున భానుడు మిథున రాశిలోకి ప్రవేశిస్తున్నాడు. ఈ మిథున సంక్రమణం సందర్భంగా సూర్య ఆరాధన, స్నానదాన జపాలు విశేషంగా చేయాలని శాస్త్రం చెబుతోంది.

**నదీస్నానం పుణ్యఫలం** మిథున సంక్రమణం సందర్భంగా పవిత్ర గంగానదిలో స్నానం చేయడం వలన అనంతకోటి పుణ్యఫలం దక్కుతుందని అంటారు. ముఖ్యంగా మిథున సంక్రాంతి రోజు భక్తులు కాశీ, హరిద్వార్, రిషికేష్ వంటి పుణ్యప్రదేశాల్లో గంగాస్నానం ఆచరించి సూర్యభగవానుడికి అర్ఘ్యం ఇస్తారు. గంగలో స్నానమాచరిస్తే పూర్వజన్మలో చేసిన పాపాలతో పాటూ ప్రస్తుత జన్మలో చేసిన పాపాలు కూడా తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. అంతేకాదు మిథున సంక్రాంతి రోజు గంగలో స్నానమాచరించి దాన ధర్మాలు చేస్తే మరుజన్మ ఉండదంటారు.

**ఈ దానాలు శ్రేష్టం**

మిథున సంక్రాంతి రోజు సూర్యభగవానుడి అనుగ్రహం పొందేందుకు గోధుమలు దానం చేస్తే వృత్తి, వ్యాపారాల్లో ఎదురయ్యే అడ్డంకులు తొలగిపోతాయి. నవధాన్యాలు దానమిస్తే జాతకంలో ఉండే గ్రహదోషాల నుంచి విముక్తి లభిస్తుందని , బెల్లం దానంగా ఇస్తే కుటుంబ జీవితంలో ఎదురయ్యే కష్టాలు సమసిపోతాయిని, ఎరుపు వస్త్రాన్ని దానమిస్తే దుఃఖం దూరమవుతుందని జ్యోతిష్యశాస్త్ర పండితులు చెబుతారు.

## జలధార పనులకు జూన్ డెడ్‌లైన్..

జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. 2026 జూన్ నెలాఖరు నాటికి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయాలని ఆయన స్పష్టమైన గడువును నిర్దేశించారు.శనివారం జలవనరుల శాఖ, పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలతో మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, సీఎంఓ కార్యదర్శి రాజమౌళి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు తన క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు. జలహారతి పురోగతిపై జిల్లా కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ పథకం కింద ఉపాధి హామీ (వీ+బీ=జు+రా) నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు.నీటి మిగులు ఉన్న బేసిన్లను, నీటి కొరత ఉన్న ప్రాంతాలతో అనుసంధానించే ప్రాజెక్టులను చేపట్టాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. చెక్ డ్యామ్‌లు, ఇంకుడు గుంతలు, పంట కుంటల పునరుద్ధరణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. వాల్మీకిపురం వాగు అభివృద్ధి వంటి విజయవంతమైన నమూనాలను ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయాలని సూచించారు. మొదటి దశలో పునరుద్ధరించిన ఆస్తుల నాణ్యతను పరిశీలించాలని, వరద నివారణకు కాలువల్లోని అడ్డంకులను తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల రీఛార్జ్, పర్యావరణ ప్రయోజనాలపై జిల్లాల వారీగా అంచనాలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ నీటి సంరక్షణ యజ్ఞంలో ప్రజలు, రైతులు, నీటి వినియోగదారుల సంఘాలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## అమరావతి పనులు ఆగలేదు.. జోరుగా సాగుతున్నాయి

రాజధాని పనులు ఆగిపోయాయని, చిన్న వర్షానికే మునిగిపోతోందని కొందరు చేస్తున్న విష ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు నిర్మాణ పనుల పురోగతిని చూపిస్తూ ఆయన తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. "అమరావతిలో పనులు ఏమాత్రం ఆగడం లేదు. వర్షం కురిస్తే మునిగిపోయిందంటూ కొందరు ప్రచారం చేస్తున్నారు. కానీ, నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. రాజధానిలో ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు, ప్రధాన రహదారులు, రిజర్వాయర్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. వీటితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్మిస్తున్న టవర్లు, మంత్రుల బంగ్లాల నిర్మాణాలు కూడా చురుగ్గా సాగుతున్నాయి. ఇకనైనా విష ప్రచారాన్ని ఆపండి" అని చెప్పిన ఓ వీడియోను మంత్రి లోకేశ్ 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను వీడియో రూపంలో ప్రజల ముందు ఉంచి, అమరావతిపై జరుగుతున్న దుష్ప్రచారానికి మంత్రి లోకేశ్ గట్టిగా బదులిచ్చారు.

## గుంటూరు మిర్చికి చైనా బ్రేక్!

**మూడు ఎక్స్‌పోర్టు కంపెనీల సరుకు నిలిపివేత**

**తనిఖీల్లో మోతాదుకు మించి మిథామిడోపాస్ పురుగుమందు అవశేషాల గుర్తింపు**

**ఆ కెమికల్ తయారీ లైసెన్సును రద్దు చేయాలి**

**నేడు ఉద్యానశాఖ కమిషనర్‌తో ఎగుమతిదారుల భేటీ**



గుంటూరు మిర్చి ఎగుమతులకు ఎదురుదెబ్బ తగిలింది. చైనాకు ఎగుమతి చేసిన మూడు ఎక్స్‌పోర్టు కంపెనీలకు చెందిన సరుకును అక్కడి కస్టమ్స్ అధికారులు తిరస్కరించారు. ఆ కంటైనర్లలోని మిర్చిలో పరిమితికి మించి మిథామిడోపాస్ అనే పురుగుమందు అవశేషాలున్నట్లు పరీక్షల్లో తేలడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గత నెల గుంటూరు కేంద్రంగా ఉన్న మిర్చి ఎగుమతి కంపెనీలు చెన్నై షిప్‌యార్డు నుంచి చైనాకు కంటైనర్లలో సరుకు పంపించాయి. వాటిల్లో కొన్నింటిని అక్కడి కస్టమ్స్ అధికారులు ర్యాండమ్‌గా తనిఖీ చేయగా.. మిథామిడోపాస్ అనే కెమికల్‌ను పంట సాగులో వినియోగించినట్లు తేలింది. మూడు కంపెనీలకు చెందిన కంటైనర్లను నిలిపేశారు. 'ఇకపై మీరు మా దేశానికి మిర్చిని ఎగుమతి చేయొద్దు.. అంటూ కస్టమ్స్ విభాగం నిర్దిష్టమైన ఆదేశాలతో కూడిన ఓ లేఖ కూడా విడుదల చేసింది. గతేడాది కూడా ఇలాంటి పరిస్థితే ఉత్పన్నం కాగా, అప్పట్లో స్పైసెస్ బోర్డు జోక్యం చేసుకొని ఎలాగోలా ఎక్స్‌పోర్ట్ ఆర్డర్లను పాస్ చేయించింది. ఏటా గుంటూరు నుంచి చైనాకు 20 వేలకు పైగా కంటైనర్లలో మిర్చి ఎగుమతి జరుగుతుండగా.. ఇటీవల చోటుచేసుకున్న పరిణామం మిర్చి రైతులు, వ్యాపారుల్లో ఆందోళన కలిగిస్తోంది. సరుకు తిరస్కరణకు గురైన ఆ మూడు కంపెనీలు ఏంటి? అనే దానిపై చర్చ నడుస్తోంది. కాగా, మిథామిడోపాస్ పురుగుమందు వాడి సాగు చేసిన మిర్చి పంటను చైనా తిరస్కరిస్తున్న నేపథ్యంలో ఆ కెమికల్ తయారీ లైసెన్సును రద్దు చేయాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. ఈ విషయంపై సోమవారం ఉద్యానశాఖ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని మిర్చి ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ నేత తోట రామకృష్ణ తెలిపారు.

**కోల్డ్‌స్టోరేజీల్లో పేరుకుపోతోన్న నిల్వలు** చైనాకు ఎక్కువగా తేజ వెరైటీ మిర్చి ఎగుమతి అవుతుంది. ప్రస్తుతం అక్కడ కఠిన నిబంధనలు అమలు చేస్తుండటం, మూడు కంపెనీలను ఎగుమతి చేయొద్దని ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో ఎగుమతుల్లో అనిశ్చితి నెలకొంది. దీంతో ఎగుమతిదారులు గుంటూరు మిర్చి యార్డులో కొనుగోలు చేసిన తేజ వెరైటీ పంటను కోల్డ్‌స్టోరేజీల్లో నిల్వ చేస్తున్నారు. 19,70,846 మిర్చి బస్తాలు (ఒక్కో బస్తా 40 కేజీలు) ప్రస్తుతానికి స్టోరేజీల్లో ఉన్నాయి. చైనాలో నిబంధనలు కాస్త సడలించిన తర్వాత ఎగుమతి చేయొచ్చనే ఆలోచనలో పలువురు ఉన్నారు.

**ఐపీఎంతో సమస్యకు పరిష్కారం** కేంద్రం ఇంటిగ్రేటెడ్ పెస్టు మేనేజ్‌మెంట్ (ఐపీఎం) కార్యక్రమం కింద రైతుకు పంట సాగు చేపట్టే సమయం నుంచే నాణ్యమైన మిర్చి నారు, సంరక్షణ చర్యలు వంటి వాటిపై సబ్సిడీ ఇస్తోంది. ఐపీఎం పాటించి పండించిన మిర్చిని అధిక ధరకు కొనుగోలు చేసేందుకు కంపెనీలకు కూడా రాయితీలు ప్రకటించింది. అయితే ఈ కార్యక్రమంపై సరైన అవగాహన లేకపోవడంతో రైతులు సంప్రదాయంగా పురుగుమందులనే వినియోగించి సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే పంట సీజన్ నుంచి ఎంపిక చేసిన క్లస్టర్లలో ఐపీఎం కార్యక్రమం పకడ్బందీగా అమలయ్యేలా చూడాలని కేంద్రం తాజాగా ఉద్యాన శాఖకు ఆదేశించింది. దీనిపై ఢిల్లీలో వర్క్‌షాప్ కూడా నిర్వహించింది.

## "రైల్లో మంటలు".. తప్పుడు ప్రచారంతో నలుగురు బలి..

మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ ఘోర రైలు ప్రమాదంలో నాలుగేళ్ల బాలుడితో సహా నలుగురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఒక చిన్న తప్పుడు ప్రచారం ఈ దారుణానికి కారణమైంది. కేవలం ఆందోళనతో ప్రయాణికులు తీసుకున్న నిర్ణయం వారిని మృత్యువు బారిన పడేలా చేసింది. ఈ విషాద ఘటన మొరేనా సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం సాయంత్రం 4:15 గంటల సమయంలో ఖజురహో నుంచి ఉదయ్‌పూర్ వెళుతున్న ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (19665) హెతమ్‌పూర్-ధోల్‌పూర్ స్టేషన్ల మధ్య ప్రయాణిస్తోంది.

# మున్సిపల్ కమిషనర్ గారూ.. మా కాలనీ వైపు చూడండి

## శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ వాసుల ఆవేదన!





**శిలాఫలకం వేసి మూడు నెలలైనా కానరాని రోడ్డు పనులు**
**వర్షాకాలం బురదలో నరకయాతన పడుతున్న వృద్ధులు, చిన్నారులు**
**'పనికి వెళ్లలేకపోతున్నాం.. పిల్లలను స్కూళ్లకు పంపలేకపోతున్నాం'**
**కమిషనర్ గారైనా స్పందించి ఆదుకోవాలని కాలనీవాసుల వేడుకోలు**

**నంది పత్రిక కర్నూలు బ్యూరో** "అధికారులు వచ్చారు.. పెద్దల సమక్షంలో కొబ్బరికాయ కొట్టారు.. త్వరలోనే అద్దంలాంటి రోడ్డు వేస్తామని శిలాఫలకం కూడా వేశారు. కానీ, ఆ శిలాపత్రం వేసి మూడు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వర్షాలు పడటంతో మా బతుకులు బురదమయంగా మారాయి. మున్సిపల్ కమిషనర్ గారే పెద్ద మనసు చేసుకుని మా సమస్యను పరిష్కరించాలి" అంటూ శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీ నివాసులు కన్నీటితో వేడుకుంటున్నారు.

**నడవలేని స్థితిలో రోడ్లు.. నరకప్రాయంగా మారిన జీవితాలు:** ప్రస్తుతం వర్షాకాలం కావడంతో కాలనీలోని రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి. మోకాళ్ల లోతు బురద, గుంతలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. కనీసం ఇళ్ల నుంచి అడుగు బయటకు పెట్టే పరిస్థితి లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**కాలనీవాసుల కష్టాలు వర్ణనాతీతం:** ఉద్యోగులు, దినసరి కూలీలు: రోడ్డు సరిగ్గా లేకపోవడంతో సమయానికి ఆఫీసులకు, పనులకు వెళ్లలేకపోతున్నారు. బండ్లు బురదలో కూరుకుపోయి కిందపడిపోతుండటంతో నిత్యం గాయాలపాలవుతున్నారు. పనులకు వెళ్లకపోతే ఇల్లు గడవని పరిస్థితిలో కూలీలు ఆవేదన చెందుతున్నారు. స్కూలు పిల్లలు, పెద్దలు: చిన్న పిల్లలు స్కూళ్లకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. బురదలో జారిపడి బట్టలు, పుస్తకాలు పాడవుతున్నాయని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. అత్యవసర సేవలు నిల్: కాలనీలోకి ఆటోలు కానీ, ఇతర వాహనాలు కానీ రావడానికి సాహసించడం లేదు. అనారోగ్యంతో ఉన్న వృద్ధులను ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నా మోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**అధికారుల నిర్లక్ష్యానికి మేం బలికావాలా?**

"రోడ్డు వేస్తారని మూడు నెలలుగా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాం. తీరా వర్షాకాలం వచ్చేసరికి పనులు మొదలుపెట్టకుండా మమ్మల్ని నడిరోడ్డుపై వదిలేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల మా పిల్లలు, వృద్ధులు పడుతున్న నరకం అంతా ఇంతా కాదు."

కాలనీ మహిళలు



**కమిషనర్ గారూ.. దయచేసి స్పందించండి!**

మున్సిపల్ అధికారులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయికి వచ్చి తమ కాలనీ దుస్థితిని చూడాలని స్థానికులు కోరుతున్నారు. గౌరవ మున్సిపల్ కమిషనర్ గారు తక్షణమే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, యుద్ధప్రాతిపదికన శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ రోడ్డు పనులను ప్రారంభించి, తమను ఈ నరకకూపం నుండి గట్టెక్కించాలని కాలనీ నివాసులు చేతులెత్తి వేడుకుంటున్నారు.



# తెలుగుదేశం పార్టీకి నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



**అర్.ఏ.అర్.ఎస్. ప్రాంగణం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలి**
**మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌కు బొజ్జా దశరథరామిరెడ్డి వినతి**

**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 14 ( నంది పత్రిక )** నూనెపల్లె మార్కెట్ యార్డులోని రెండు ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, అలాగే నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రాంగణంలో కొనసాగుతున్న తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని ఇతర అనువైన ప్రాంతానికి తరలించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శనివారం నంద్యాలలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌ను అఖిలపక్ష నాయకులతో కలిసి కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ, "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అనే మహోన్నత సిద్ధాంతంతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ, ప్రజా ఆస్తులను ప్రజల ప్రయోజనాల కోసం పరిరక్షించాల్సిన బాధ్యత కలిగి ఉందన్నారు. అయితే రైతుల సంక్షేమం కోసం ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డు భూమిని పార్టీ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించడం ఆ పార్టీ మూల సిద్ధాంతాలకు, ప్రజల ఆశయాలకు విరుద్ధమైన నిర్ణయమని పేర్కొన్నారు.రైతుల ఉత్పత్తుల మార్కెటింగ్, నిల్వ, గోదాముల నిర్వహణ వంటి అవసరాలకు కీలకమైన మార్కెట్ యార్డులను బలోపేతం చేయాల్సిన సమయంలో, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన భూములను రాజకీయ అవసరాలకు మళ్లించడం ప్రజా వ్యతిరేక చర్యగా ప్రజలు భావిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా, 125 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం రాష్ట్ర, జాతీయ వ్యవసాయ రంగాలకు విశిష్ట సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. పరిశోధన స్థానం ప్రాంగణంలో కొనసాగుతున్న తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయం వల్ల పరిశోధన కార్యకలాపాలు దెబ్బతింటున్నాయని, వెంటనే ఇతర ప్రాంతానికి తరలించి వ్యవసాయ పరిశోధన సంస్థను పరిరక్షించాలని కోరారు. ఇటీవల రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు ఏకగ్రీవంగా నూనెపల్లె మార్కెట్ యార్డు భూమి కేటాయింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, అర్.ఏ.అర్.ఎస్. ప్రాంగణం నుంచి తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలని తీర్మానించిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి ప్రభుత్వం మరియు పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్తాన్, ఏపీ రైతు సంఘం నాయకులు రామచంద్ర, సామన్న,అడ్వకేట్ శంకరయ్య, ఎంవీపీఎస్ నాయకులు పులికొండన్న. బీసీ సంక్షేమ నాయకులు ప్రసాద్, పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు రాంబాబు, ఎస్ డి పి పార్టీ మజీద్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు సత్యనారాయణ గుప్తా, సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు ఏరువ రామచంద్రారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, పట్నం రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యక్రమాలలో కొనసాగుతాము

**కర్నూలు ప్రతినిధి. జూన్ 14 . (నంది పత్రిక ):**కర్నూలులో జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆఫీసులో, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లాస్థాయి కార్యకర్తల, నాయకుల సమావేశం వై ఆశీర్వాదం అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి కర్నూలు జిల్లా ఇన్చార్జి బాధ్యులు పి సూర్యం, పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్కే గౌస్ ఆధ్వర్యంలో, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ యతేంద్ర కుమార్ వర్గం నుండి తాటిపాటి తిరుపాల్, సిపిఐ ఎంఎల్ పార్టీ నుండి నల్లబోతుల వెంకటేశ్వర్లు ఆయా పార్టీల విధానాలు నచ్చక, ఆ పార్టీలకు రాజీనామా చేసి ఆ ఇద్దరి నాయకులకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకోవడం జరిగింది.ఇకనుండి సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యక్రమాలలో కొనసాగుతామని పత్రిక ముఖంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రాజేష్, సోమన్న పాల్గొన్నారు.



# ఫిన్లాండ్ పర్యటనకు బండి పరిమళ జ్యోతి ఎంపిక

## అంతర్జాతీయ శిక్షణకు అరుదైన అవకాశం



**కాశినాయన, జూన్ 14: (నంది పత్రిక)** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన టీచర్లకు అంతర్జాతీయ శిక్షణ ఇచ్చే లక్ష్యంలో భాగంగా కాశి నాయన మండలంలోని జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని బండి పరిమళ జ్యోతిని ఫిన్లాండ్ పర్యటనకు ఎంపిక చేశారు. ఈ నేపథ్యంలో అమరావతిలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమం లో పరిమళ పాల్గొన్నారు. మూడు దశల్లో అంతర్జాతీయ స్థాయి శిక్షణ ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు శిక్షణ శిబిరంలో తెలిపారు .వెళ్లేందుకు ఎంపిక చేసిన టీచర్లకు విజయవాడలో శుక్రవారం ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. మొదటి దశలో విజయవాడలో తూర్పు విశ్వవిద్యాలయం సాంకేతిక నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నారు.రెండోదశలో ఆగస్టు 17 నుంచి 26 వరకు టీచర్లు ఫిన్లాండ్ లోని తుర్కు, రౌమా నగరాల్లో పర్యటించి అక్కడి బోధన విద్యా విధానాలను వీరు పరిశీలిస్తారు. మూడో దశలో పాఠశాలల్లో అమలు చేసే ప్రాజెక్టుల కోసం యూనివర్సిటీ ఆఫ్ తుర్కు ప్రొఫెసర్లు ఆన్లైన్లో పర్యవేక్షిస్తూ టీచర్లకు మార్గదర్శనం చేస్తారని ఎస్పీడీ వెల్లడించారు. తనకు ఈ అవకాశం కల్పించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి పరిమళ జ్యోతి ధన్యవాదములు తెలిపారు. అలాగే కడప జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్ ఎంఈఓ మహమ్మద్ షఫీ నిర్మల అందించిన ప్రోత్సాహం వల్లనే ఇక్కడికి రాగలిగానని సంతోషం వ్యక్తం చేశారు ఈ శిక్షణా లక్ష్యాలను నూరు శాతం సాధించే దిశగా కృషి చేస్తానని పరిమళ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాల్ట్ కోఆర్డినేటర్ వి. సతీష్ రెడ్డి, ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 14 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ. సి) శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 15వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలియజేశారు.

# బుడ్డా సహకారంతో మద్దిలేరు వాగుకు మరమ్మతులు

**బండి ఆత్మకూరు నంది పత్రిక జూన్ 14:** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో మద్దిలేరు వాగును మరమ్మతులు చేయించడం జరిగిందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న మద్దిలేరు వాగు చాలా సంవత్సరాల నుండి మరమ్మతులకు నోచుకోక పూ డుకొని పోయింది. ఈ వాగు నుండి ప్రజలు నిత్యం పొలాలకు వెళుతూ ఉంటారు. మద్దిలేటి వాగు పూడుకొని పోయిన విషయాన్ని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి కంచర్ల లింగారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వరద నిధుల ద్వారా నిధులను మంజూరు చేయించారు. గత రెండు రోజులుగా మద్దిలేటి వాగును హిటాచి మిషన్ ద్వారా వాగులో పూడుకుపోయిన మట్టిని తొలగించి వాగును వెడల్పు చేసుకున్నారు. నిధులను మంజూరు చేసినందుకు ఆ గ్రామ ప్రజలు నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల లింగారెడ్డి, సుబ్బయ్య, మోహన్ రావు,రమణ, ప్రసాద్,గోపాల్, లింగేశ్వర రావు నాగిరెడ్డి తామస్, ఎర్రన్న మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## భర్త అనారోగ్యంతో మనస్తాపం చెంది

# మహిళ ఆత్మహత్య.

**వెలుగోడు, జూన్ 14 నంది పత్రిక:**వెలుగోడు మండలం మోత్కూరు గ్రామంలో విషాద ఘటన. భర్త అనారోగ్యంతో మంచానికే పరిమితం కావడం, ఇంటి బాధ్యతలు ఒంటరిగా నిర్వహించలేక మనస్తాపానికి గురైన ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం... మోత్కూరు గ్రామానికి చెందిన కుంటివాండ్ల పుల్లమ్మ (56) భర్త నరసింహుడు అలియాస్ జల్లన్నకు తాజాగా పక్షవాతం రావడంతో మంచానికే పరిమితమయ్యాడు. భర్తకు సేవలు చేయడంతో పాటు ఇంటి పనులు అన్నీ ఒంటరిగా చూసుకోవడంతో పుల్లమ్మ తీవ్ర మానసిక ఆందోళనకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం రాత్రి కుటుంబ సభ్యులంతా నిద్రించిన అనంతరం ఇంట్లో ఉన్న సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని పుల్లమ్మ ఆత్మహత్య చేసుకుంది.సమాచారం అందుకున్న వెలుగోడు ఘటనపై పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలి కుమారుడు కుంటివాండ్ల బాల నరసింహుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెలుగోడు ఎస్సై సురేష్ తెలిపారు.

# తహసిల్దారుగా పదోన్నతి...



**చాగలమర్రి జూన్ 14 నంది పత్రిక** మండల కేంద్రమైన చాగలమర్రిలో డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న విజయ్ కుమార్ తహసిల్దార్ గా పదోన్నతి పొంది కడప జిల్లా సిద్ధవటం మండలానికి బదిలీ కావడంతో చాగలమర్రి మండల తహసిల్దార్ పనింద్రుడు , రెవెన్యూ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు అన్సర్ భాష, చల్ల నాగరాజు యాదవ్, తదితరులు ఆదివారం పూలమాలలతో, దుశ్యాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో డిప్యూటీ తహసిల్దారుగా ఉంటూ, ఇన్చార్జి తహసిల్దారుగా అదనపు విధులు నిర్వహించి పలువురి మన్ననలు పొందారన్నారు. ఎంతో సౌమ్యుడుగా జవాబుదారితనంగా జవాబుతారీతనంతో నిష్పక్షపాతంగా సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అప్పు డబ్బులు ఇస్తామని చెప్పి యువకునిపై

# కర్రలతో రాళ్లతో దాడి.

### తీవ్ర గాయాలు.. ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.

### దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు ఆవేదన.



**నందికొట్కూరు జూన్ 14(నంది పత్రిక )** నందికొట్కూరు పట్టణానికి చెందిన ఏబీయం పాలెం చెందిన యువకుడు దిలీప్ కుమార్ కు బైరెడ్డి నగర్ కు చెందిన కొందరు వ్యక్తులు అప్పుడు డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పి నమ్మబలికి పిలిపించుకొని కర్రలతో రాళ్లతో దాడి చేసిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. తల్లిదండ్రుల తెలిపిన వివరాల మేరకు కే దిలీప్ కుమార్ తండ్రి కే భాస్కర్ నందికొట్కూరు మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా స్వీపర్ పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే దిలీప్ కుమార్ పట్టణంలోనే బైరెడ్డి నగర్ కు చెందిన బోరెల్లి శ్రీలక్ష్మి, వెంకటేశ్వరి లకు అప్పుగా డబ్బులు ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో దిలీప్ కుమార్ డబ్బులు అడుగగా పట్టణ సమీపంలోనే మేరిమాత చర్చి దగ్గరికి వస్తే డబ్బులు ఇస్తామని చెప్పి ఫోన్ చేసి మరి పిలిపించుకొని శ్రీలక్ష్మి, వెంకటేశ్వరి , విక్రమ్, వినయ్ లు పథకం ప్రకారం కర్రలతో రాళ్లతో దాడి చేస్తూ హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో తీవ్ర రక్తమడుగులో గాయాలతో ఉన్న దిలీప్ కుమార్ ను అతని కుటుంబ సభ్యులు స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం కర్నూల్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు స్థానిక వైద్యులు అంబులెన్స్ ద్వారా తరలించారు. ఈ ఘటనలో తమ కుమారుడి దిలీప్ కుమార్ పై చంపడానికి కర్రలతో రాళ్లతో దాడి పడి హత్యాయత్నానికి పాల్పడిన వారిని , గతంలో కూడా ఇలాంటి ఘటనకు ఆ వ్యక్తులు పాల్పడ్డారని అలాంటి వారిని కఠినంగా శిక్షించాలని బాధితుని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో5 బెంచీలు పంపిణీ





**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 14 నందిపత్రిక** ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ సాధారణ సమావేశం క్లబ్ అధ్యక్షులు పోలేపల్లె సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం రోటరీ క్లబ్బు సమావేశమందిరంలో జరిగింది. ముందుగా ప్రార్థన గీతం తో మొదలైన సమావేశం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే రోటరీ క్లబ్బు ఆధ్వర్యంలో ఐదు బెంచీలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.రోటరీ క్లబ్ సభ్యుల సొంత నిధులతో ఈ బెంచులను ప్రజల సౌకర్యార్థమై అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆళ్లగడ్డ రోటరీ క్లబ్బు సభ్యులు దేవిశెట్టి చంద్రుడు1 ,రోటరీ క్లబ్ అధ్యక్షులు (పోలే పల్లె సత్యనారాయణ) 3 బెంచీలు, క్లబ్బు ప్రధాన కార్యదర్శి బైసాని రవి ప్రకాష్ 1 బెంచి, సుమారు 20 వేల రూపాయలు విలువచేసే 5 బెంచులను ఆళ్లగడ్డ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్, 1 బెంచి, రోటరీ క్లబ్ ఆవరణంలో రెండు బెంచీలు, మండలంలోని బత్తులూరు గ్రామంలో రెండు బెంచులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం రోటరీ క్లబ్ సభ్యుల సభ్యుల ఆధ్వర్యంలో వాటిని ప్రారంభించారు. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలలో ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సి శివ శంకర్ రెడ్డి, ప్రభుత్వ పారిశ్రామిక వేత్త ఫాస్ట్ ప్రెసిడెంట్ టీఎంసీ వేణుగోపాల్ , బ్యాంకు బాలిరెడ్డి , శబరిష్ సత్యనారాయణ, అధ్యాపకులు మల్లేశ్వర్ రెడ్డి, చంద్ర సేన, మా టీవీ ప్రసాద్ పాల్గొన్నారు .



# ప్రపంచ రక్త దాతల దినోత్సవం

### రక్తదాన శిబిరం నిర్వహణ

### రక్తదానం చేసిన శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు

### నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో



**నంద్యాల సిటీ బ్యూరో జూన్ 14 ( నంది పత్రిక )** ఆదివారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో,విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో, స్థానిక శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ లో రక్తదాన శిబిరం, రక్తదానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 20 మంది రక్తదానం చేయడమే కాకుండా, పలువురు విద్యార్థులు ఎప్పుడు అవసరమైతే అప్పుడు వచ్చి రక్తదానం చేయడానికి అంగీకరించారు. శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు మౌలాలి రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన రక్త దాతలకు ప్రశంసా పత్రం, పండ్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు, నంద్యాల లయన్స్ క్లబ్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా, కోశాధికారిగా ఎన్నుకోబడిన సందీప్, మేడా చంద్రశేఖర్, సురేష్, రక్తదాన శిబిరా నిర్వాహకుడు దాదా, విజయ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి నజీర్,జిల్లా టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలాలి రెడ్డి మాట్లాడుతూ యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తద్వారా ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలు తొలగించుకోవాలని కోరారు.



# మిత్రుడి కుటుంబానికి

# ‘2007 బ్యాచ్‘ ఆసరా

### 50 వేల ఆర్థిక సాయంతో మానవత్వాన్ని చాటిన పూర్వ విద్యార్థులు



**రుద్రవరం ప్రతినిధి జూన్ 14 (నంది పత్రిక):** రుద్రవరం కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ తోటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాచినేనిపల్లెకు చెందిన స్నేహితుడు మా భాష ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న మిత్ర బృందం, వెంటనే స్పందించి తమ వంతుగా రూ. 50000 నగదును అందజేశారు. మా భాషకు భార్య, 4 సంవత్సరాల కుమార్తె, 2 నెలల కుమారుడు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మిత్రబృందం వారి కుటుంబానికి ఆర్థిక ఏదో ఒక విధంగా సహాయపడాలని తమ వంతుగా అందరూ కలిసి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ముఖ్యంగా గతంలో కేవలం అబ్బాయిలే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనగా, ఈసారి గత ఏడాది జరిగిన ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తితో అమ్మాయిలు కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించడం విశేషం. గతంలో కూడా తమ బ్యాచ్‌కు చెందిన సుమారు 15 మంది మిత్రులకు వివిధ సందర్భాల్లో అండగా నిలిచిన ఈ విద్యార్థులు, ఆపదలో ఆదుకునేవాడే నిజమైన మిత్రుడని నిరూపిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, మా భాష మస్తాన్, ప్రతాప్, శ్రీనాథ్ రెడ్డి, హుసేని, కాశీం, నరసింహ, జగన్, శ్రీను, దస్తగిరి, ఎర్ర హుసేని, పాములేటి, ప్రసాద్, అనీల్, అంజేయులు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ హైస్కూల్ 75 వసంతాల

# వేడుకలకు సన్నాహాలు ముమ్మరం

### పూర్వ విద్యార్థులందరితో కలిసి ఘనంగా

### నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు



**వెలుగోడు, జూన్ 14 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆదివారం స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశానికి పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు రామలింగారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాపన నుంచి నేటి వరకు విద్యనభ్యసించిన వేలాది మంది విద్యార్థుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ, 75 సంవత్సరాల చరిత్రకు తగిన రీతిలో వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు.ఈ సదస్సులో పూర్వ విద్యార్థులు చంద్రశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్, హెచ్ఎం మాలిక్ ఖాన్, మక్బుల్ భాషా, జయరామిరెడ్డి, సుల్తాన్ మొహిద్దీన్, వేల్పుల జైపాల్, సయ్యద్ మొయినుద్దీన్, నరసింగరావు, సిద్ధిక్ అహమ్మద్, లక్ష్మీనారాయణ, ఆసిఫ్ భాషా, ఇలియాస్ ఖాన్, నసురుల్లా ఖాన్, మహమ్మద్ రఫీ, మీర్జా అబ్దుల్లా బేగ్, సాబిర్ హుస్సేన్, నూరుల్లా, జల్ పకర్ అలీ ఖాన్, లాలం సుధాకర్, శేషశైనా శర్మ లు పాల్గొని.పాఠశాల 1953 సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి 202526 విద్యా సంవత్సరం వరకు చదువుకున్న ప్రతి ఒక్క పూర్వ విద్యార్థిని ఈ చరిత్రాత్మక వేడుకల్లో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. పాఠశాలతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరి సహకారం, సలహాలు, సూచనలతో విజయవంతం చేయాలని సూచించారు.75 వసంతాల వేడుకలు కేవలం పాఠశాల వార్షికోత్సవం మాత్రమే కాకుండా, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య అనుబంధాన్ని మరింత బలపరిచే విధంగా.కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన పూర్తి కార్యక్రమాలు నిర్వహించాలని సమాచారం. తదుపరి సన్నాహ సమావేశం జూలై 5వ తేదీన నిర్వహించనున్నారు. ఎక్కడ ఉన్నా వెలుగోడు జడ్పీ హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఆ సమావేశానికి హాజరైన సంఘానికి తమ విలువైన సలహాలు అందించాలని ప్రతినిధులు తెలిపారు.



# కార్మికులకు మద్దతు తెలిపిన

# కాంగ్రెస్ పార్టీ

**నంద్యాల ప్రతినిధి. జూన్ 14 . (నంది పత్రిక ):**గౌర్నమెంట్ జనరల్ ఆసుపత్రి లో పనిచేసే కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నేతలు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈసందర్భంగా టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య మాట్లాడుతూ ఆసుపత్రి లో గత 50,సవచారాలను నుండి రోగుల కు సేవ చేస్తూ నా వీరిని విధులనుండితొలిగించడంబడకరము వీరిని పద్మావతి మెడికల్ ఏజెన్సీ సంస్థ వారు 7. నెలల జీతాలు చెల్లించాలని వారిని వెటనే విధులేకితిసుకోవాలని డిమాండ్ చేస్తూనాము.పిసిసి ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల రెడ్డి దృష్టికి తీసుకొని పోయి వీరికి నయముచేస్తాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు దాసరి చింతలయ్య, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు పబ్బతి అబ్రహం,చాబోలూ, సలాం పాల్గొన్నారు.



# ఎస్‌డీపీఐకి షాక్.. మాజీ రాష్ట్ర,

# జిల్లా నేతల రాజీనామా.

### పార్టీ సిద్ధాంతాల అమలులో నాయకత్వం విఫలమైందని ఆరోపణ.

**వెలుగోడు, జూన్ 14 నంది పత్రిక:** ఎస్‌డీపీఐలో కీలకంగా పనిచేసిన ఇద్దరు మాజీ నేతలు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం వెలుగోడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. పార్టీ సిద్ధాంతాలను ఆచరణలో అమలు చేయడంలో రాష్ట్ర, జిల్లా నాయకత్వం విఫలమైందని ఆరోపిస్తూ తమ పదవులకు, సభ్యత్వానికి రాజీనామా చేశారు.వెలుగోడు పట్టణానికి చెందిన మీర్జా అబ్దుల్లా బేగ్ గతంలో ఎస్డీపీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా, షేక్ మహబూబ్ బాషా నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన. వీరిద్దరూ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తమ నిర్ణయాన్ని తెలుపుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. “ఎస్‌డీపీఐ సిద్ధాంతాలు, ఆశయాలు ఎంతో ఉన్నతమైనవే. సామాజిక న్యాయం, ప్రజా సమస్యల లక్ష్యంగా ఉన్న పార్టీ భావజాలాన్ని గౌరవించాం. అయితే, జిల్లా స్థాయి నాయకత్వం ఆ సిద్ధాంతాలను అమలు చేయడంలో విఫలమైందని భావిస్తున్నాం .పార్టీలో ఉన్నంతకాలం కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశామని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో తమ అభిప్రాయాలకు అనుగుణంగా కొనసాగలేక ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఇద్దరు మాజీ ముఖ్య నేతల రాజీనామాతో వెలుగోడు మండలంలో ఎస్‌డీపీఐలో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.



# మీ గ్యాస్ సిలిండర్‌పై ఏ-26, ఐ-28 అనే కోడ్ లు ఉన్నాయా? దాని అర్థం ఇదే!

మనం ఇళ్లలో వాడే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల మీద ఏ-26, బీ-27, ఐ-28 వంటి కోడ్‌లు ఉండటం చాలామంది గమనించే ఉంటారు. దీనిని సిలిండర్ గడువు తేదీ (ఎక్స్‌పైరీ డేట్) అని చాలామంది పొరపడుతుంటారు. కానీ అది పూర్తిగా అవాస్తవం. ఈ కోడ్ సిలిండర్‌కు తదుపరి భద్రతా పరీక్ష (సేఫ్టీ టెస్ట్) ఎప్పుడు చేయాలో సూచిస్తుంది.

# పేదరికం విద్యకు అడ్డు కాకూడదు







**విద్యావకాశాలను అందిపుచ్చుకుంటే ఉజ్వల భవిష్యత్తు**

**మైనారిటీలు అన్ని రంగాల్లో రాణించాలి**

**మైనారిటీల సంక్షేమానికి 'కూటమి' కృషి**

**మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**తాలీమ్-ఏ-హునర్ పథకం క్రింద రెసిడెన్షియల్**

**ఇంటర్మీడియట్ కు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్**

**పత్రాలు అందజేత**

**అమరావతి, జూన్14. నంది పత్రిక:** పేదరికం విద్యకు అడ్డు కాకూడదని,విద్యారంగంలో అమలవుతున్న అన్ని పథకాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఏపీ మైనారిటీ సంక్షేమ శాఖ, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో పేదరికం విద్యకు అడ్డు కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన తాలీమ్ -ఏ-హునర్ పథకం క్రింద ఉచిత కార్పోరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్యకు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలు అందజేత కార్యక్రమం ఆదివారం జరిగింది. విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య వారి కళాక్షేత్రంలో వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఎ షరీఫ్, ఎంపీ కేశినేని చిన్ని, విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ శుబ్లి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహమ్మద్, నూర్ భాషా కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, పాఠశాల విద్యా కమీషనర్ తమీమ్ అన్సారియా, విజయవాడ ట్రాఫిక్ డీసీపీ శిరీన్ బేగం, మాజీ ఎం ఎల్ సి ఇక్బాల్, వక్ఫ్ బోర్డు సభ్యులు, ముతవల్లీలు, యు ట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్ సిరాజ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ ప్రసంగిస్తూ మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని అన్నారు. మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి అవసరమయ్యే అన్ని రకాల పథకాల అమలుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఐటీఐ లు, పాలిటెక్నిక్ లు, హాస్టళ్లు,సీఈడియం ను ముఖ్యమంత్రి చంద్రబాబు మైనారిటీల విద్యాభ్యున్నతి కోసం ఏర్పాటు చేశారన్నారు. మైనారిటీ కుటుంబాల్లోని పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్యను అందించేందుకు తాలీమ్-ఏ-హునర్ పథకం కింద నిర్వహించిన ప్రవేశ పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 7000 కు పైగా మైనారిటీ విద్యార్థులు ప్రవేశ పోటీ పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ పరీక్షలో అత్యంత ప్రతిభ కనబరిచిన 250 మంది విద్యార్థులకు ఉచిత కార్పోరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్యను నీట్, ఐఐటీ జేఈఈ కోచింగ్ తో పాటు అందించడం జరుగుతుందన్నారు. డిగ్రీ,పీజీ, లతోపాటు వైద్య విద్య, సాంకేతిక విద్య, ఇతర జాతీయస్థాయి యూపీఎస్సీ పోటీ పరీక్షలు, గ్రూప్ -1 తదితర పరీక్షలకు ఇంటర్ స్థాయిలోనే గట్టి పునాది ఏర్పడడానికి అవకాశం ఉందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీలలో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని, ఈ విద్యావకాశాలను అందిపుచ్చుకుని అన్ని రంగాలలో వారు రాణించాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని రూపొందించి అమలుచేస్తున్న వక్ఫ్ బోర్డు చైర్మన్ అజీజ్ ని ప్రశంసించారు. అనంతరం ఉచిత కార్పొరేట్ స్థాయి ఇంటర్ విద్యకు ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ, వక్ఫ్ బోర్డు అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.




# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహణ



**నంద్యాల బ్యూరో, జూన్ 14(నంది పత్రిక):-** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలనే లక్ష్యంతో నేడు (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని, అలాగే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందని తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చన్నారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

# మరమ్మత్తులకు నోచుకోని చేతిపంపు

## -అధికారులను అడిగితే నాయకులను అడగండి అంటున్న వైనం

## -3 నెలలు అయిన పట్టించుకోని అధికారులు



**కొత్తపల్లి - నంది పత్రిక :** నెలలు గడుస్తున్న ఓ చేతి పంపును అధికారులు మరమ్మత్తులు చేయకుండా అలాగే వదిలేయడంతో మరమ్మత్తులకు నోచుకొక ఆటు ప్రజలకు ఉపయోగపడక నిరుపయోగంగా ఉంది. మండలంలోని దుద్యాల గ్రామంలోని ఎస్సీకాలనీలో గత మూడు నెలలగా ఓ చేతిపంపు పనిచేయక పోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెపుతున్నారు. అధికారులను అడిగితే నాయకులను అడగమని చెబుతున్నారని కాలని వాసులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. నాయకులను అడగమనే చెప్పిందేకే అధికారులు విధులకు హాజరు అవుతున్నారాని ప్రశ్నిస్తున్నారు. వెసవిలో కూడా చేతిపంపు పనిచేయలేదని, అప్పటినుంచి చేపుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు కాలనీ వాసులు. ఆ చేతి పంపుద్వారానే పశువులకు ఇళ్లల్లో అవసరాలకు, కొన్ని కుటుంబాలు త్రాగేందుకూడా నీటిని తీసుకుంటున్నామని అయిన అటు అధికారులుగాని, ఇటు నాయకులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని కాలనీవాసులు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలోని చేతిపంపును మరమ్మత్తులు చేయించి కాలనీవాసుల నీటి అవసరాలను తీర్చేల చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు తెలుపుతున్నారు.

# ప్రపంచంలో కొనలేనిది రక్తం మాత్రమే

# స్వచ్ఛంద రక్తదానం మరొకరి ప్రాణానికి సంజీవిని





**ఆర్.ఆర్. ఫ్రెండ్స్ సేవా సమితి సేవలు అభినందనీయం**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం బ్యూరో చీఫ్: జూన్ 14, నంది పత్రిక** సమాజం పట్ల బాధ్యతతో, సేవా దృక్పథంతో నిర్వహించే ప్రజోపయోగ కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం నుంచి ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. ప్రపంచంలో డబ్బుతో కొనలేని విలువైనది రక్తం మాత్రమేనని, స్వచ్ఛంద రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని ఆమె అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భీమవరం ఆనంద ఫంక్షన్ హాలులో ఆర్.ఆర్.ఫ్రెండ్స్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, అన్ని దానాల్లోకెల్లా రక్తదానం అత్యంత గొప్పదని, రక్తదానం అనేది నిజమైన ప్రాణదానమని పేర్కొన్నారు. అత్యవసర వైద్య పరిస్థితులు, శస్త్రచికిత్సలు, ప్రమాదాలు, ప్రసూతి అత్యవసరాలు వంటి సందర్భాల్లో రక్తం ఎంతో అవసరమవుతుందని, ముఖ్యంగా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రతి నెలా రక్తం అవసరమవుతుందని కలెక్టర్ వివరించారు. అలాంటి సమయంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసే దాతలు నిజమైన ప్రాణదాతలని కలెక్టర్ కొనియాడారు. గత అనేక సంవత్సరాలుగా సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, రక్తదానంపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న ఆర్.ఆర్. ఫ్రెండ్స్ సేవా సమితి సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తనయుడు చదలవాడ భరత్ చంద్ర మాట్లాడుతూ, రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి యువత పెద్ద సంఖ్యలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రారంభంలోనే చదలవాడ భరత్ చంద్ర స్వయంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. ఆయన రక్తదానం చేయడం ద్వారా కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా భీమవరం రెండవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, పోలీస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మోజెస్, ప్రముఖ సంఘసేవకులు అల్లు శ్రీనివాసులు మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాలుగా ఆర్.ఆర్. ఫ్రెండ్స్ సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమితి ప్రజలకు విశేష సేవలందిస్తోందని పేర్కొన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న రక్తదాతలకు జిల్లా కలెక్టర్ నాగరాణి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేసి వారి సేవలను అభినందించారు. సమాజంలో మరింత మంది రక్తదాతలు తయారుకావడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఆర్. ఫ్రెండ్స్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు ఆనంద రఘువర్మ, అధ్యక్షులు గెడ్డం రామారావు, మోటార్ సైకిల్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు హనుమంతు, సేవా సమితి సభ్యులు, స్వచ్ఛంద రక్తదాతలు, యువత, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వాసవి పెనుగొండలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీచేసిన జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.



**పెనుగొండ బ్యూరో చీఫ్ జూన్ 14 నంది పత్రిక** వాసవి పెనుగొండ ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ విద్యార్థినుల హాజరు, వసతి గృహ వంటశాల, ప్రభుత్వం అందించిన వంట సామాగ్రి, త్రాగునీరు సదుపాయం, పారిశుద్ధ్య పరిస్థితులు, హాస్టల్ భవనం రిపేర్లు పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం 6వ తేదీ నుండి హాస్టల్స్ పునఃప్రారంభమైనందున వసతి గృహాలలో అన్ని సౌకర్యాలతో పూర్తి సన్నద్ధంగా ఉండాలన్నారు. బాలికలు ఇంకా హాస్టల్ కు రాకపోవడంపై ఆయన అధికారులను ప్రశ్నించారు. వెంటనే హాస్టల్లో ఉన్న బాలికల తల్లిదండ్రులకు ఫోన్ చేసి వారి పిల్లలను హాస్టల్ కి పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు హాస్టల్స్ లో నూరు శాతం ప్రవేశాలు ఉండేలా అధికారులు కృషి చేయాలి అన్నారు. విద్యార్థినిలు హాస్టల్ కు రాగానే వారందరి చేత యోగాంధ్ర యాప్ లో రిజిస్టర్ చేయించి ప్రతిరోజు యోగాభ్యాసన చేయించాలన్నారు. వసతి గృహాలకు అందించిన వాటర్ టెస్టింగ్ కిట్లు పనితీరును ఆయన పరిశీలించారు. హాస్టల్ కు వంటగ్యాస్ సరఫరా ఏ విధంగా జరుగుతున్నది అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ భవనం, వాటర్ ట్యాంక్ సంబంధించి ఏమైనా రిపేర్లు ఉంటే సత్వరమే పూర్తి చేయాలన్నారు. హాస్టల్‌లోని వంటశాలను పరిశీలించి, వంట సామాగ్రి, వంట పాత్రలు, ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం నాణ్యంగా ఉండాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులు ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీవో దాసిరాజు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ.వి సూరిబాబు, తహసిల్దార్ అనిత కుమారి, వసతి గృహ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తాకితే సంగీత స్వరాలు...

# హంపి స్థూపాల మిస్టరీ వీడింది!

కర్ణాటకలోని ప్రపంచ ప్రఖ్యాత హంపిలో ఉన్న 15వ శతాబ్దానికి చెందిన విఠల ఆలయం అనేక అద్భుతాలకు నెలవు. అందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సంగీత స్తంభాల గురించి. గట్టి గ్రానైట్ రాళ్లతో నిర్మించిన ఈ స్తంభాలను మెల్లగా తాకినప్పుడు, అవి స్పష్టమైన సంగీత స్వరాలను ఎలా పలికిస్తాయనేది శతాబ్దాలుగా అంతుచిక్కని రహస్యం. అయితే, ఆధునిక శాస్త్రీయ విశ్లేషణలు ఈ పురాతన ధ్వని ఇంజనీరింగ్ అద్భుతం వెనుక ఉన్న రహస్యాన్ని ఛేదించాయి. విజయనగర సామ్రాజ్య కాలంలో నిర్మించిన ఈ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తింపు పొందింది. ఇక్కడి మహామండపంలో ఉన్న ఒక్కో ప్రధాన స్తంభం చుట్టూ, అదే రాతి నుంచి చెక్కిన అనేక చిన్న స్తంభాలు ఉంటాయి. వీటిని సమిష్టిగా "సరిగమ స్తంభాలు" అని పిలుస్తారు. ఒకప్పుడు ఈ ప్రాంగణంలో నృత్యకారులు నాట్యం చేస్తుండగా, ఈ స్తంభాలను తాకుతూ లయకు అనుగుణంగా శబ్దాలు సృష్టించేవారని చరిత్రకారులు చెబుతారు. ఈ స్తంభాలు ప్రాచీన భారతీయ గ్రంథమైన 'నాట్య శాస్త్రం'లో" పేర్కొన్న 'ఘన వాద్య' వర్గానికి చెందినవి.

ఈ స్తంభాల నిర్మాణంపై ఎన్నో ఊహాగానాలు ఉండేవి. లోపల ఖాళీగా ఉంచడం వల్ల లేదా లోహపు కడ్డీలు అమర్చడం వల్ల శబ్దం వస్తుందని భావించేవారు. కానీ, కల్పక్కంలోని ఇందిరా గాంధీ అటామిక్ రీసెర్చ్ సెంటర్ (×+జూ=) మెటలర్జీ శాస్త్రవేత్తలు 2008లో చేసిన ఒక కీలక అధ్యయనం ఈ వాదనలను తోసిపుచ్చింది. వారు స్తంభాలకు ఎలాంటి హాని కలగకుండా అల్ట్రాసోనిక్ టెస్టింగ్, ఇంపాక్ట్-ఎకో వంటి నాన్-డిస్ట్రక్టివ్ పద్ధతులను ఉపయోగించి పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలో స్తంభాలు పూర్తిగా గట్టి గ్రానైట్‌తోనే నిర్మించబడ్డాయని స్పష్టమైంది.

# యోగా ఆరోగ్యప్రదాయిని

# నిత్య యోగా, నిత్య ఆరోగ్యం



### యోగా ఆచరణతో ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం

### పర్యాటకాభివృద్ధిలో భాగంగా టెంపుల్ యోగా కార్యక్రమం నిర్వహణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**పెనుగొండ బ్యూరో చీఫ్ జూన్ 14 నంది పత్రిక** దైనందిన జీవితంలో ఎదురవుతున్న మానసిక ఒత్తిడులు, ఆందోళనలు, ఆరోగ్య సమస్యలకు యోగా సమర్థవంతమైన పరిష్కారమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు. పర్యాటకాభివృద్ధిని ప్రోత్సహిస్తూ, ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించే లక్ష్యంతో ఆదివారం వాసవి పెనుగొండలోని శ్రీ నగేశ్వరస్వామి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన "టెంపుల్ యోగా" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, యోగా శిక్షకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రముఖ యోగా గురువు, నేషనల్ అథ్లెటిక్ యోగా టీచర్ బడుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగా సాధన నిర్వహించారు. దండాసనం, భద్రాసనం, వజ్రాసనం, భుజంగాసనం, శలభాసనం, శవాసనం, సీతలి ప్రాణాయామం, సేతుబంధాసనం తదితర యోగా ఆసనాలను అభ్యసింపజేస్తూ వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. శరీర సౌష్టవం, మానసిక ప్రశాంతత, శ్వాసకోశ ఆరోగ్యం, వెన్నెముక బలం, రోగనిరోధక శక్తి పెంపొందించడంలో యోగా పాత్రను వివరించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగానే యోగాంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. యోగా కేవలం ఒక వ్యాయామ విధానం మాత్రమే కాదని, అది సంపూర్ణ జీవన విధానమని ఆమె అన్నారు. ప్రతిరోజూ కొద్దిసేపు యోగా సాధన చేస్తే శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని చెప్పారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, పెనుగొండ గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. యోగాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమైతే, యోగా ఇండియా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాచుర్యం పొందినప్పటికీ, దాని మూలాలు భారతదేశంలోనే ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు, విద్యార్థులు, ప్రజలు, ఉద్యోగులు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావడం విశేషమన్నారు. ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ యోగా సాధనను అలవాటు చేసుకోవాలని సూచించారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ తన తరఫున, ప్రభుత్వం తరఫున అభినందనలు తెలిపారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాసేవలో నిమగ్నమై ఉండే అధికారులు, సిబ్బంది చాలా సందర్భాల్లో తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయాల్సి వస్తుందని అన్నారు. అయితే యోగా వంటి కార్యక్రమాలు వారికి శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని కేవలం ప్రత్యేక సందర్భాలకు మాత్రమే పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్ అనిత కుమారి, జిల్లా ఆయుష్ అధికారి ఏ.శ్రీరామ్, ఆయుష్ శాఖ వైద్యులు డాక్టర్ శాస్త్రి ఆకెళ్ళ, డాక్టర్ ఎన్. గిరీష్, డాక్టర్ ఎన్. మల్లేశ్వరి, డాక్టర్ సీహెచ్. సులక్షణ, డాక్టర్ రామచంద్ర, డాక్టర్ ఈ.కిషోర్, యోగా శిక్షకులు, ఐసిడిఎస్, పోలీస్, ఈపీడీసీఎల్, ఎన్ఆర్ఈజీఎస్, డిఆర్డిఏ, వ్యవసాయ, డ్వామా తదితర శాఖల అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..



## నేడు (జూన్ 15న) జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్: జూన్ 14, నంది పత్రిక** జిల్లా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జూన్ 15వ తేదీన జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్ మరియు మండల కేంద్రాలలో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అదేవిధంగా రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత ఆధార పత్రాలతో సమర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అర్జీల స్వీకరణ, పరిశీలన మరియు పరిష్కార ప్రక్రియను మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా మరియు మండల స్థాయి అధికారుల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను అధికారిక వెబ్‌సైట్ ఎవవనెశీఖఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్జీల స్థితి, పరిష్కార ప్రక్రియ లేదా ఇతర సమాచారం కోసం "మీకోసం" టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 ను సంప్రదించవచ్చని సూచించారు. పిజిఆర్ఎస్‌కు హాజరయ్యే ప్రజల కోసం తాగునీరు, అల్పాహారం, భోజనం వంటి సౌకర్యాలతో పాటు వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. అందిన అర్జీలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక పిజిఆర్ఎస్ కార్యక్రమాలను కూడా ప్రజలు వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు..

## భీమవరం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

### రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్: జూన్ 14, నంది పత్రిక** భీమవరం పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను గుర్తించి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. పట్టణ పరిశుభ్రత అనేది కేవలం మున్సిపల్ యంత్రాంగం బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు, వ్యాపారులు, సంస్థలు సమిష్టిగా సహకరిస్తేనే పరిశుభ్రమైన నగరాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు. భీమవరం పట్టణంలోని టౌన్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆదివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించి పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు దుకాణాల ముందు చెత్త పేరుకుపోవడం, వ్యర్థాలను రోడ్లపై పడవేయడం గమనించిన కలెక్టర్ సంబంధిత దుకాణ యజమానులతో నేరుగా మాట్లాడి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి దుకాణ యజమాని తన వ్యాపార సంస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ఉందని ఆమె స్పష్టం చేశారు. దుకాణాల నుంచి వెలువడే చెత్తను ప్రత్యేకంగా నిల్వ ఉంచి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో పారవేయరాదని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి చెత్తను రోడ్లపై పడవేస్తే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. భీమవరం జిల్లా కేంద్రంగా ఉండటంతో పాటు రాష్ట్ర, దేశ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన పట్టణమని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి, వ్యాపార వృద్ధి, పర్యాటక ప్రోత్సాహానికి పరిశుభ్రత ఎంతో కీలకమని చెప్పారు. పట్టణం అపరిశుభ్రంగా ఉంటే పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు, పర్యాటక ఆకర్షణ దెబ్బతింటాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. భీమవరం పేరు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక బ్రాండ్‌గా నిలిచిందని, ఆ ప్రతిష్ఠకు తగ్గట్టుగా పట్టణంలోకి వచ్చే ప్రతి సందర్శకుడికి పరిశుభ్రమైన, సుందరమైన వాతావరణం కనిపించేలా అందరూ కృషి చేయాలని సూచించారు. పరిశుభ్రమైన వీధులు, చెత్త రహిత ప్రాంతాలు, ఆరోగ్యకరమైన వాతావరణం నగర అభివృద్ధికి సూచికలని తెలిపారు. పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వ్యాపార సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు కూడా భాగస్వాములు కావాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, "మన పట్టణం మన బాధ్యత" అనే భావనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంబంధిత మున్సిపల్ అధికారులకు పరిశుభ్రత నిర్వహణను మరింత పటిష్టం చేయాలని, చెత్త సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



# భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో

## జూన్ 19న రాష్ట్ర స్థాయి థీమ్ ఆధారిత యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ జూన్ 14 నంది పత్రిక**

అంతర్జాతీయ యోగా దినోత్సవం2026 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర2026" కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లాలో రాష్ట్ర స్థాయి థీమ్ ఆధారిత యోగా ప్రదర్శన కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీన భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రభుత్వం యోగాను ప్రజల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా "యోగాంధ్ర2026" కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు, యోగా శిక్షణ శిబిరాలు, ప్రదర్శనలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర2026 ద్వారా విస్తృత ప్రజాభాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా క్రీడా



ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అథ్లెట్ల కోసం ప్రత్యేక రాష్ట్ర స్థాయి థీమ్-బేస్డ్ యోగా డెమోన్స్ట్రేషన్ కార్యక్రమం జూన్ 19న ఉదయం 6.30 గంటల నుండి 8.00 గంటల వరకు భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు, యోగా శిక్షకులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువత మరియు క్రీడా శాఖ అధికారులు పాల్గొననున్నారని తెలిపారు యోగా ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని, ముఖ్యంగా క్రీడాకారుల ప్రతిభాభివృద్ధికి యోగా ఎంతగానో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పాల్గొనే వారికి తాగునీరు, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు మరియు ఇతర మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, యోగా ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.

# యువత రక్తదానానికి ముందుకు రావాలి..

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య



**బనగానపల్లె జూన్ 14నందిపత్రిక** రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని,ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు టంగుటూరి శీనయ్య, లాయర్ అల్లీ హుసేన్ పేర్కొన్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని బనగానపల్లె ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి అవసరమైన గ్రూపు సంబంధించిన రక్తం లభించక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. యువకులు ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 15 దఫాలుగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి సుమారు 800 మంది నుండి రక్తం సేకరించి పలు బ్లడ్ బ్యాంక్ లకు అందించడం అభినందనీయమని అన్నారు. ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతి నిధి షాషావలి మాట్లాడుతూ ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని అలాగే ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ను మద్దతు తెలుపుతున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఈ రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్,రఫీ,మస్తాన్,ఫణింద్ర, సాధిక్,సూరి,రామకృష్ణ,హుసేన్ వలి(బుజ్జి)యర్రబోలు పవన్ కుమార్ రెడ్డి,చెరువుపల్లె శరత్ బాబు,నీలి శివ,నాసిర్,ఇలియాజ్, రమేష్,ఫయాజ్,సంగు శంకేశ్వర రెడ్డి,హర్ష వర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## మహిళల టీ20 ప్రపంచకప్: పాక్‌ను చిత్తు చేసిన భారత్.. దీప్తి శర్మకు 5 వికెట్లు

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత జట్టు తమ జైత్రయాత్రను ఘనంగా ప్రారంభించింది. తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 64 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బ్యాటింగ్,

బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఓపెనర్ స్మృతి మంధాన (68) అద్భుత హాఫ్ సెంచరీతో రాణించగా, ఆల్ రౌండర్ దీప్తి శర్మ (5/10) బంతితో మాయ చేసి పాక్ పతనాన్ని శాసించింది.

నంది పత్రిక

సోమవారం 15 - 06 -2026

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**జూన్ 15 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉ. 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**డిఆర్ఓమల్లికార్జునుడు**

వై ఎస్ ఆర్ కడప బ్యూరో చీఫ్,జూన్ 14: నంది పత్రిక జూన్ 15 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డి ఆర్ ఓ మల్లికార్జునుడు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజా.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు.లి జూన్ 15 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్)“ అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం :**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారుప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# స్వచ్ఛంద రక్తదాత పురస్కారం అందుకున్న వెలుగోడు బ్లడ్ అనిల్

**ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నంద్యాలలో ఘన సత్కారం**

వెలుగోడు జూన్ 14 నంది పత్రిక: నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన ప్రపంచ రక్తదాతల దినోత్సవ కార్యక్రమంలో వెలుగోడుకు చెందిన ప్రముఖ స్వచ్ఛంద రక్తదాత, సామాజిక సేవకుడు బ్లడ్ అనిల్‌కు “స్వచ్ఛంద రక్తదాత పురస్కారం“ అందజేశారు. గత ఎనిమిదేళ్లుగా నిరంతరం రక్తదాన సేవలు అందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ప్రాణదాతగా నిలుస్తున్న అనిల్ సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.రక్తం అత్యవసరంగా అవసరమైన సమయంలో స్పందిస్తూ అనేక మంది రోగులకు రక్తాన్ని అందించడంలో అనిల్ కీలక పాత్ర పోషించారు. కేవలం తానే రక్తదానం చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ యువతలో రక్తదానంపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. తన పరిచయ వలయంలో ఉన్న వందలాది మంది రక్తదాతలను సమన్వయం చేస్తూ అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా సేవలు అందిస్తున్నారు.వెలుగోడు ప్రాంతంలో రక్తదాన ఉద్యమానికి ఒక గుర్తింపును తీసుకువచ్చిన అనిల్, సామాజిక బాధ్యతతో పనిచేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసూతి అత్యవసర పరిస్థితులు, థలసేమియా బాధితులకు అవసరమైన సమయంలో రక్తదాతలను సమీకరించి ప్రాణాలను కాపాడిన సందర్భాలు అనేకం ఉన్నాయి.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు అనిల్‌కు పురస్కారం అందజేసి అభినందనలు తెలిపారు.



సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, మరింత మంది యువత రక్తదానానికి ముందుకు రావడానికి ఆయన స్ఫూర్తిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని, ప్రతి ఆరోగ్యవంతుడు క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. తన సేవలకు సహకరిస్తున్న రక్తదాతలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, రక్తదాతలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొని అనిల్‌ను అభినందించారు. ఈ పురస్కారం వెలుగోడు ప్రాంత ప్రజలకు గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.

# వెన్నుపోటు దినం రోజు వైకాపా నాయకులు వాస్తవాల కంటే అవాస్తవాలకు ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చారు

**ఆళ్లగడ్డ మండల కన్వీనర్ హరికుమార్ రెడ్డి.**

**రాష్ట్ర ప్రజలు ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా 11 స్థానాలకే మిమ్మల్ని పరిమితం చేశారు**

**మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష**



ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 14 నంది పత్రిక వైసీపీ నాయకులు “వెన్నుపోటు దినోత్సవం“ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో వాస్తవాల కంటే అవాస్తవాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని. ప్రజల సమస్యలపై మాట్లాడాల్సింది పోయి, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారుప్రతి అంశంలోనూ కమిషన్లు తీసుకుంటున్నారు, పదవులు ఇవ్వాలంటే కమిషన్, రైతులకు సబ్సిడీలు ఇవ్వాలంటే కమిషన్ అంటూ మాట్లాడుతున్నారని. ఇలాంటి ఆరోపణలు చేయడం చాలా సులభం. కానీ వాటిని నిరూపించే బాధ్యత కూడా మీదే. మీ వద్ద నిజంగా ఆధారాలు ఉంటే ప్రజల ముందుకు తీసుకురండి. ఎక్కడైనా బహిరంగ చర్చకు, డిబేట్‌కు రావడానికి మేము సిద్ధంగా ఉన్నామని మండల కన్వీనర్ హరి కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష, గుర్రప్ప, అంజి తో కలిసి ఆయన మాట్లాడుతూ

వాస్తవానికి కమిషన్ల రాజకీయాలు, అవినీతి ఆరోపణలు, అధికార దుర్వినియోగం వంటి విమర్శలు వైసీపీ అధికారంలో ఉన్న సమయంలోనే ఎక్కువగా వినిపించాయని ఆయన అన్నారు ఆ ఐదేళ్ల పాలనలో జరిగిన విషయాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదు. అందుకే ఇప్పుడు అదే మాటలను మళ్లీ మళ్లీ చెబుతూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు.ప్రజలకు వెన్నుపోటు ఎవరు పొడిచారో కూడా అందరికీ తెలుసుఅని. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన పనులు ప్రజలు అన్ని గమనించారని అందుకే ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు. అమ్మ ఒడి విషయంలో కూడా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తామని చెప్పి, చివరకు ఒక్కరికే పరిమితం చేసింది వైసిపి ప్రభుత్వం కాదా . ఇతరులపై వెన్నుపోటు ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు

మరోవైపు ఆళ్లగడ్డలోనే వైసీపీ పరిస్థితి ఎలా ఉందో ప్రజలందరికీ తెలుసునని. వచ్చే ఎన్నికల్లో టికెట్ ఎవరికి వస్తుంది అనే చర్చలు మీ పార్టీలోనే జరుగుతున్నాయని ముందు మీ పార్టీలో నాయకత్వంపై స్పష్టత తెచ్చుకోండి. మీకే మీ నాయకత్వంపై గ్యారెంటీ లేని పరిస్థితిలో ఇతర పార్టీల నాయకుల గురించి మాట్లాడటం తగదన్నారు.రాజకీయాలు అంటే ఆధారాలతో మాట్లాడటం, ప్రజా సమస్యలపై పోరాడటం. కానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం, అసత్య ప్రచారాలు చేయడం వల్ల ప్రజలు నమ్మే రోజులు పోయాయని ఆయన తెలిపారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరు అభివృద్ధి చేస్తున్నారు, ఎవరు అడ్డుకుంటున్నారు, ఎవరు హామీలు నిలబెట్టుకుంటున్నారు, ఎవరు మాట తప్పుతున్నారు అన్నది ప్రజలకు స్పష్టంగా తెలుసునని. అందుకే రాబోయే రోజుల్లో కూడా ప్రజల తీర్పు అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం వైపే ఉంటుందని మేము విశ్వసిస్తున్నామని మండల కన్వీనర్ హరి కుమారెడ్డి తెలిపారు. మాజీ కౌన్సిలర్ హుస్సేన్ భాష మాట్లాడుతూ వెన్నుపోటు గురించి మాట్లాడే ముందు ప్రజలు 2500 ఎన్నికల్లో వైసీపీ పాలనకు స్పష్టమైన తీర్పు ఇచ్చారన్నారు 5000 పాలలో జరిగిన అరాచకాలు అవినీతి ప్రజా వ్యతిరేక విధానాలకు కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారన్నారు ప్రజల తీర్పు కంటే గొప్ప సాక్ష్యం ఇంకేం ఉంటుందని ఆయన అన్నారు ఏదైనా ఆరోపణలు చేయాలంటే ఆధారాలతో మాట్లాడాలి నిరాదరణ ఆరోపణలు చేయడం వల్ల రాజకీయ లబ్ది పొందాలని ప్రయత్నించడం సరైంది కాదన్నారు ప్రతి విషయాన్ని రాజకీయ దురుద్దేశంతో చూడడం వైసిపికి అలవాటుగా మారిందన్నారు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారన్నారు కొత్త పెట్టుబడులు కొత్త కంపెనీలు ఉపాధి అవకాశాలు అమరావతి నిర్మాణం రాష్ట్ర పునర్నిర్మానం ఇవన్నీ ప్రజల కళ్ళముందే జరుగుతున్నాయన్నారు నిజం ఎప్పటికైనా గెలుస్తుందని రాష్ట్ర అభివృద్ధి మా లక్ష్యం ప్రజల సంక్షేమమే మా ధ్యేయం రాబోయే రోజుల్లో కూడా ప్రజల ఆశీర్వాదంతో తెలుగుదేశం పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందన్నారు.

## ప్రపంచంలో నిరుద్యోగులు ఎక్కువగా ఉండే దేశం ఇదే!

ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు తీవ్రమైన నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్నాయి. తాజాగా విడుదలైన అంతర్జాతీయ గణాంకాల ప్రకారం, ప్రపంచంలోనే అత్యధిక నిరుద్యోగ రేటు ఆఫ్రికాలోని చిన్న దేశమైన ఎస్వాటినిలో నమోదైంది. గతంలో స్వాజిలాండ్‌గా పిలువబడిన ఈ దేశంలో నిరుద్యోగ రేటు సుమారు 34 శాతం నుంచి 37 శాతం మధ్య ఉన్నట్టు అంచనాలు వెలువడుతున్నాయి. ఈ జాబితాలో ఎస్వాటిని తర్వాత దక్షిణాఫ్రికా నిలుస్తోంది. అక్కడ నిరుద్యోగ రేటు 32 శాతం దాటి ఆందోళన కలిగిస్తోంది.

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ వంటి సంస్థల డేటా ప్రకారం, అనేక దేశాల్లో ఆర్థిక వ్యవస్థాపరమైన సమస్యల కారణంగా నిరుద్యోగం పెరుగుతోంది. ముఖ్యంగా ఆఫ్రికాలోని పలు దేశాల్లో పారిశ్రామిక వైవిధ్యం కొరవడటం, కొత్త ఉద్యోగాల కల్పన మందగించడం, ఆర్థిక పరిమితులు వంటివి ఈ దుస్థితికి కారణమవుతున్నాయి.

# సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి.. ఏపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



బనగానపల్లె జూన్ 14నందిపత్రిక సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో టెట్ అర్హతపై రివ్యూ పిటిషన్ కొట్టి వేసినందున 2011 ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కొరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేరి మాధవస్వామి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం ఏపీటీఎఫ్ బనగానపల్లె డివిజన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తిలో కొనసాగాలన్న, జరగబోయే పదోన్నతులు పొందాలంటే టెట్ తప్పనిసరి అయింది కావున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర కూటమి ప్రభుత్వంలో భాగం అయినందున పార్లమెంట్ లో చట్ట సవరణ ద్వారా మాత్రమే టెట్ ఉత్తీర్ణత నుండి మినహాయింపు పొందే అవకాశం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం దీనిపై తగిన పరిష్కారం దిశగా చట్టం చేసే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఇతర రాష్ట్రాలు టెట్ అర్హతపై ఉత్తీర్ణత శాతం తగ్గించి ప్రత్యామ్నాయ మార్గాలు చూపినట్లుగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకుని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. అంతేగాక ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి కమిటీ నియమించకపోవడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే నాలుగు డి ఏ లు పెండింగ్లో ఉన్నాయని వెంటనే డీఏ లు ప్రకటించాలని కోరారు. అన్ని రకాల పెండింగ్ బాకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చర్లోపల్లి ప్రధాన ఉపాధ్యాయులు రామస్వామి, జూనియర్ లెక్చరర్ వీరన్న,ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె .శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి కె .రమేష్ సీనియర్ నాయకులు ఎస్ .ఓబులేసు దస్తగిరి, సాంబశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి లక్ష విరాళం

బనగానపల్లె జూన్ 14నందిపత్రిక నందవరం చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం కు ఆదివారం నంద్యాల వాస్తవ్యులు నల్లబోతుల ఉమాశంకర్ వారి ధర్మపత్ని హనుమక్క మరియు వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ. 1,00,000 విరాళన్ని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందచేశారు.ఈ సందర్బంగా అర్చకులు అమ్మవారికి పూజలు చేసి వారికీ తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



# సోమవారం ప్రజలకు అందుబాటులో మంత్రి

**క్యాంపు కార్యాలయం లో ప్రజలనుండి వినతులు స్వీకరించనున్న మంత్రి**

బనగానపల్లె జూన్ 14నందిపత్రిక రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు మౌలిక వసతుల కల్పనా శాఖ మంత్రి బీసి జనార్దన్ రెడ్డి సోమవారం ప్రజలకు అందుబాటులో ఉంటారని మంత్రి కార్యాలయం ఆదివారం తెలిపారు. ఉదయం 9:00 గంటల నుండి బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వినతులు స్వీకరిస్తారని తెలిపారు. కనుక ప్రజలు తమ అర్జీలను, సమస్యలను మంత్రికీ వివరించుకోవచ్చని వారు పేర్కొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న డిప్యూటీ తహసిల్దార్ అరుణ





కొత్తపల్లి - నంది పత్రిక : మండలంలోని మాడుగుల గిరిజన చెంచుగూడెంలో దోమల బెడదతో ఇబ్బంది పడుతున్న 25 గిరిజన కుటుంబాలకు ఉచితంగా దోమతెరలను బెడ్ సీట్లను డిప్యూటీ తాసిల్దార్ అరుణ పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గూడెంలో దోమలతో బాధపడుతున్న కుటుంబాలకు తన వంతు సహాయం అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు అలాగే గిరిజన కుటుంబాలు కొండలను వదిలి గ్రామంలో చేరాలని పిలుపునిచ్చారు సహాయం అన్నది భారీ చేయాల్సిన అవసరం లేదని తన వంతుగా వారికి వచ్చాను అన్నారు , అంతేకాకుండా మతిస్థిమితం లేనివారికి, గుడ్డివారీ దగ్గరికి వెళ్లి తన వంతు సహాయాన్ని అందించారు అలాగే గిరిజన గూడెంలోని తమ పిల్లలను పనికి పంపకుండా బడికి పంపాలన్నారు పిల్లలు చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో నడిపించొచ్చని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరి కుటుంబంలో ప్రతి పిల్లవాణ్ణి బడికి పంపించిన రోజే మీ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని ఆమె వివరించారు కొండల్లో ఉండే జీవిస్తే ఏమి ఉపయోగం లేదు ఏదైనా అనారోగ్యంగా ఉంటే కనీసం డాక్టర్లు వసతులు లేక అక్కడే నలిగిపోయి ప్రాణాలు పోగొట్టుకున్న వారు ఎందరో ఉన్నారని అలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదని ప్రతి ఒక్కరు కొండలు వద్దు గ్రామాల్లో నివసించడం మంచిదని ఆమె పేర్కొన్నారు సహాయం చేసిన వారు ఒక్కరోజు చేస్తారు తప్ప మీ పరిస్థితులు మారాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవడం ,పిల్లలు చదివించడం చాలా ముఖ్యమన్నారు కష్టపడి పని చేస్తే మీరు ఒక గుర్తింపు గల ప్రజలుగా మారుతారని ఆమె వివరించారు. మీ పిల్లలను విద్యావంతులు పంతులుగా చేయడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు . గిరిజనులకు సలహాలు సూచనలు ఇచ్చి మంచిగ పెద్ద చదువులు చదివిస్తే వారికి వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని కోరుకుంటున్నాను.కాబట్టి ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గుర్తుకు ఉంచుకొని మీ పిల్లలు మంచిగ బడులకు పంపించాలనిన్నారు చదివించండి.చదువే ఒక బంగారు భవిష్యత్ కి ఒక మూల కారణం అవుతాయి.అని చెంచులకు ప్రత్యకంగా వారికి అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎర్రమటం ఇన్చార్జి విఆర్ఓ సుబ్బయ్య సీనియర్ రిపోర్టర్ కే రాంభూపాల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# రాయలసీమ రాత మారుస్తున్న 'పవన' విప్లవం

**కరవు నేలపై హరితాభివృద్ధి గర్జన**

**రైతులకు అక్షయపాత్రగా మారిన విండ్ టర్బైన్లు**

**వలసల బాట నుంచి ఆర్థిక స్థిరత్వం వైపు రాయలసీమ**

తరతరాలుగా కరవు కాటుతో సతమతమైన రాయలసీమ ప్రాంతంలో పవన విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధికి కొత్త దారులు తెరుస్తున్నాయి. ఒకప్పుడు బీడు భూములుగా భావించిన అనంతపురం, కర్నూలు జిల్లాల ఎత్తైన పీఠభూములు నేడు దేశ పునరుత్పాదక ఇంధన రంగంలో కీలక కేంద్రాలుగా రూపుదిద్దుకుంటున్నాయి. కొండలు, గుట్టలపై తిరుగుతున్న భారీ విండ్ టర్బైన్లు పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

**రైతులకు స్థిరమైన ఆదాయ వనరు:-** వర్షాభావం, పంటల నష్టాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు పవన విద్యుత్ ప్రాజెక్టులు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయి. తమ భూములను విద్యుత్ సంస్థలకు లీజుకు ఇవ్వడం ద్వారా రైతులు ప్రతి సంవత్సరం క్రమబద్ధమైన ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ ఆదాయం వల్ల అప్పుల భారం తగ్గి, కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. పిల్లల విద్య, కుటుంబ అవసరాల కోసం రైతులు ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఏర్పడింది.

**మారుమూల గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి:** పవన విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో



రహదారులు, రవాణా సౌకర్యాలు మెరుగుపడ్డాయి. టర్బైన్ల నిర్మాణం, నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన రోడ్లు గ్రామాలకు మెరుగైన కనెక్టివిటీని అందించాయి. స్థానిక యువతకు సాంకేతిక, సాంకేతికేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయి. దీంతో చిన్న వ్యాపారాలు, రవాణా సేవలు అభివృద్ధి చెంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపు వచ్చింది.

**హరిత ఇంధనంలో రాష్ట్రానికి అండ:**

దేశం స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి వైపు అడుగులు వేస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్‌కు రాయలసీమ పవన విద్యుత్ ప్రాజెక్టులు ప్రధాన బలంగా నిలుస్తున్నాయి. సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తిపై ఆధారాన్ని తగ్గిస్తూ, జాతీయ విద్యుత్ గ్రిడ్‌కు హరిత ఇంధనాన్ని అందించడంలో ఈ ప్రాంతం కీలక పాత్ర పోషిస్తోంది.

అత్యల్ప నీటి వినియోగంతో పర్యావరణానికి మేలు చేస్తూనే అభివృద్ధిని సాధించవచ్చని ఈ ప్రాజెక్టులు చాటిచెబుతున్నాయి.

**మా జీవితాలకు కొత్త భరోసా:-**

స్థానిక రైతులు మాట్లాడుతూ వర్షాధార వ్యవసాయం అనిశ్చితంగా మారిన సమయంలో పవన విద్యుత్ ప్రాజెక్టులు మాకు ఆర్థిక నిలకడను ఇచ్చాయి. లీజు ఆదాయం కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించాయి. రాయలసీమలో మరిన్ని పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే ప్రాంత అభివృద్ధికి మరింత దోహదం చేస్తాయి" అని అభిప్రాయపడ్డారు. కరవుతో పోరాడిన రాయలసీమకు పవన విద్యుత్ ఇప్పుడు ఆశాకిరణంగా మారి, ప్రాంత ఆర్థికాభివృద్ధికి కొత్త అధ్యాయాన్ని రాస్తోంది.

# మహానంది పుణ్యక్షేత్రంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పూజలు





**మహానంది జూన్ 14 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్రంకు చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఈయనకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానందిశ్వర స్వామి వారి దర్శించుకోవడం ఎంతో ఆనందం కలిగిందన్నారు. ఇక్కడ స్వచ్ఛమైన నీరు, ఆహ్లాదకర వాతావరణం ఎంతో అనుభూతిని ఇచ్చిందని అన్నారు.

# లోక్‌సత్తా పార్టీ నాయకులు వైకాపా లోకి చేరికలు





ఆలూరుఎమ్మెల్యే బుసినే విరుపాక్షి సమక్షంలో చిప్పగిరి మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. మండల కేంద్రానికి చెందిన సుమారు 20 కుటుంబాలు, కుంకనూరు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు లోక్‌సత్తా పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదోని డివిజన్ ఇన్‌చార్జి చాకలి శేఖర్, చాకలి ఓబులేష్, చిప్పగిరి రంగన్న, నాగరాజు, వీరేష్, పెరవలయ్య, ప్రసాద్, రమేష్, భైరవకుంట చంద్రబాబు, దొరస్వామి, గుండు వీరాంజనేయులు, కుంకనూరు శ్రీను తదితరులు తమ అనుచర కుటుంబాలతో కలిసి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి అభినందనలు తెలిపారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ సహా అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు దిగజారాయని, పేదరికం పెరిగిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చీని చెట్లను పెరికేసిన వారిపై కేసు నమోదు.

**బేతంచెర్ల ఎస్సై రమేష్ బాబు.**



**బేతంచెర్ల జూన్ 14 ( నందిపత్రిక )** పుల్లగుమ్మి సుంకన్న పొలంలో ఉన్న చీని చెట్లను పెరికి వేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు ఆదివారం తెలిపారు. ఎస్సై వివరాల మేరకు.. పుల్లగుమ్మి సుంకన్న కు సంబంధించిన భూమిని ఆక్రమించు కోవాలని చూసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. తన భూమి ని ఆక్రమించు కోవాలని మొన్నటి దినమున చీనిచెట్లు పీకివేసి, కర్రలతో విచక్షణా రహితంగా దాడి చేసిన గూని నాగరాజు, అతని కుమారుడు గూని వీరాంజనేయులు ,మద్దిలేటి అలియాస్ అంబాపురం మద్దిలేటి,, ముద్దవరం గ్రామానికి చెందిన కారం చిన్న ఆనంద్, పెద్ద ఆనంద్ ల పై, భూ అక్రమ స్వాధీన,దాడి చేసి గాయ పరచడం,నాష్ట్రఅతీ నష్టం, మహిళల పట్ల అసభ్య ప్రవర్తన వంటి పలు సెక్షన్ ల కింద ఏఫ్ఐ.ఆర్ నమోదు అయినదని ఎస్సై రమేష్ బాబు తెలిపారు.

# ప్రజల నమ్మకమే మా బలం-- అభివృద్ధే మా దిక్సూచి-- సంక్షేమమే మా లక్ష్యం.



**బేతంచెర్ల జూన్ 14 (నందిపత్రిక )** ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల అంకితభావం, నాయకుల సమిష్టి కృషితో కూటమి ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసుకున్న రెండేళ్ల ప్రజాపాలనకు ప్రతీకగా నిర్వహిస్తున్న 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి – సంక్షేమం కూటమి పాలన విజయోత్సవ సభలి డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 09:30 గంటలకు ఘనంగా జరగనుంది. ఈ మహాసభకు గౌరవనీయులు మాజీ కేంద్ర మంత్రి, డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజలతో పంచు కోనున్నారు. ప్రతి కుటుంబానికి భరోసా--ప్రతి వర్గానికి సంక్షేమం-- ప్రతి ప్రాంతానికి అభివృద్ధి అందించాలనే సంకల్పంతో సాగుతున్న కూటమి పాలన విజయగాథకు సాక్ష్యంగా నిలిచే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల మిత్రులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా బేతంచెర్ల తెలుగుదేశం పార్టి కార్యాలయం వారు ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. అలాగే రండి-- అభివృద్ధి పండుగలో భాగస్వాములు కండి. రండి-- ప్రజా విజయాన్ని కలిసి వేడుక చేసుకుందాం అంటూ టిడిపి కార్యాలయం వారు తెలిపారు.

# వర్షపు నీటితో ముంపులో పాఠశాల-అంగన్వాడి కేంద్రం

**విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు**



మండల పరిధిలో ని వెలమకూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడి కేంద్రం వర్షపు నీటితో ముంపునకు గురవడంతో విద్యార్థులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణతో పాటు ప్రవేశ మార్గాల్లో నీరు నిల్వ ఉండటంతో విద్యార్థుల రాకపోకలు కష్టసాధ్యంగా మారాయి. ప్రతిరోజూ పాఠశాలకు వచ్చే విద్యార్థులు నిల్వ నీటిని దాటుకుంటూ తరగతి గదులకు చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులు, వారి తల్లిదండ్రులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. నిల్వ నీటి కారణంగా దోమలు పెరిగే అవకాశం ఉండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల, అంగన్వాడి కేంద్రం పరిసరాల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగించి, విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# కొండచుట్టు మండపం దృఢత్వం నిర్ధారణ పరీక్షలు

**దృఢత్వాన్ని పరిశీలించిన పురావస్తు అధికారులు**



నియోజకవర్గంలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన కొండచుట్టు మండపం దృఢత్వానికి పురావస్తు శాఖ అధికారులు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఆదివారం కొండచుట్టు మండపం వద్దకు పురావస్తు శాఖ అధికారి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విచ్చేసిన సిబ్బంది మండపం చుట్టుకొలత, నిర్మాణ విధానం, మండపంలోని స్తంభాల కొలతలు నమోదుచేసుకున్నారు. మండపం స్తంభాలు, ఉపరితలాలపై ఉన్న వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా స్థానికులు వారితో మాట్లాడుతూ మండపానికి ఎంతో చరిత్ర ఉందని కాపాడాలని కోరారు. దీనిపై అధికారులు సమాధానమిస్తూ మండపం శిధిలావస్థలో ఉందా దృఢంగా ఉందా అనే అంశాన్ని నిర్ధారించి నివేదిక పంపమని మాత్రమే తెలిపారన్నారు. మండపం చాలా ధృడంగానే ఉందన్నారు. కాగా జాతీయ రహదారి 716 విస్తరణ పనుల్లో భాగంగా 900 ఏళ్ల ప్రాచీన మండపం కూల్చివేతకు అధికారులు సిద్ధం కావడం, చారిత్రక విశిష్టత కలిగిన మండపాన్ని కాపాడేందుకు పోరాటం సాగిస్తున్న నేపథ్యంలో పురావస్తు శాఖ అధికారులు మండపం దృడత్వ నిర్ధారణకు రావడం ప్రత్యేకను సారించుకుంది.

# మహిళల టీ20 ప్రపంచకప్: పాక్‌ను చిత్తు చేసిన భారత్.. దీప్తి శర్మకు 5 వికెట్లు

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత జట్టు తమ జైత్రయాత్రను ఘనంగా ప్రారంభించింది. తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 64 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఓపెనర్ స్మృతి మంధాన (68) అద్భుత హాఫ్ సెంచరీతో రాణించగా, ఆల్ రౌండర్ దీప్తి శర్మ (5/10) బంతితో మాయ చేసి పాక్ పతనాన్ని శాసించింది. 171 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్‌కు ఆరంభంలో మంచి భాగస్వామ్యం లభించింది. ఓపెనర్ మునీబా అలీ (41) నిలకడగా ఆడుతూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేసింది. తొలి పవర్‌ప్లేలో పాక్ ఒక వికెట్ నష్టానికి 52 పరుగులు చేసి గట్టి పోటీ ఇచ్చేలా కనిపించింది. అయితే, స్పిన్నర్ దీప్తి శర్మ రంగంలోకి దిగాక మ్యాచ్ స్వరూపమే మారిపోయింది.

# ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ దరఖాస్తులు అందించి పూర్తి చేయించండి.

**తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి శారదా దేవి.**



**తిరుపతి బ్యూరో చీఫ్ జూన్ 14 నంది పత్రిక** ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ దరఖాస్తులు అందించి, పూరించిన వాటిని జులై 14 లోపు సేకరించి ఆన్లైన్ చేయాలని 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి శారదా దేవి తెలిపారు. ఆదివారం సాయంత్రం ఓటర్ నమోదు, యోగాంధ్ర – 2026, తల్లికి వందనం అంశాలపై అధికారులు, సూపర్ వైజర్లు, స్వర్ణ వార్డు కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. అత్యంత కీలకమైన ఎన్యుమరేషన్ ఫారం పంపిణీ కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. బూత్ లెవెల్ అధికారులు, సూపర్వైజర్లు మీ పోలింగ్ కేంద్ర పరిధిలోని బూతులెవల్ ఏజెంట్లతో సమన్వయం చేసుకొని ఇంటింటికి వెళ్లి ఆ కుటుంబంలోని ఓటర్లకు ఎన్యుమరేషన్ దరఖాస్తులను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ ప్రక్రియను ఒక వారంలో పూర్తి చేయాలని, అలాగే ఒక వారం తర్వాత ఓటరు చే నింపబడిన ఎన్యుమరేషన్ పారాలను సేకరించాలని తెలిపారు. కనీసం మూడుసార్లు అయినా ఆ ఇంటిని సందర్శించి, ఎన్యుమరేషన్ పారమ్ నింపడంలో సందేహాలు ఉంటే సాయం అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ఈ కార్యక్రమాన్ని జులై 14 లోపల పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమం రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ యోగాంధ్ర లో ప్రజలందరినీ భాగస్వాములను చేయాలని తెలిపారు. తల్లికి వందనం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ఓటర్ల నమోదు అధికారులు అమరయ్య, సురేష్ బాబు, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవిన్యూ అధికారి సేతుమాదవ్, సెక్రటరీ శ్రీవిద్య, ఎన్నికల ఉప తాసిల్దారు సుధాకర్ నాయక్, ఏసిపిలు పార్వతి ప్రియ, మూర్తి, డీఎఫ్ఓ శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ మధు , ఉన్నారు.

# నగరి సబ్‌డివిజన్‌లో విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్

## విజయపురం మండలం ఇల్లత్తూరు వద్ద 400 లీటర్లు కార్వేటినగరం వద్ద 800 లీటర్ల సారా ఊట ధ్వంసం

చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ఎన్డీపీఎస్ కార్యకలాపాల నిర్మూలన,నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించే కార్యక్రమాల్లో భాగంగా నగరి సబ్‌డివిజన్ పరిధిలో ఆదివారం విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. డీఎస్పీ రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈకార్యక్రమంలో భాగంగా నగరి మండలం అడవికొత్తూరు, నింద్ర మండలంలోని శ్రీరామపురం, విజయపురం మండలంలోని ఇల్లత్తూరు, వెదురుకుప్పం మండలంలోని నక్కలంపల్లి, పాలసముద్రం మండలంలోని జయలక్ష్మీపురం, ఎస్ఆర్.పురం మండలంలోని మేధవాడ గ్రామాలతో పాటు కార్వేటినగరం మండల పరిధిలోని కన్నికాపురం, గోపిచెట్టిపల్లి, డీఎం.పురం గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. ఇళ్లు, దుకాణాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అలాగే నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితులను పరిశీలించి వారి వివరాలను సేకరించారు. ఈ తనిఖీల్లో కార్వేటినగరం పోలీస్ స్టేషన్ పరిధిలో 800 లీటర్లు, విజయపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇల్లత్తూరులో 400 లీటర్లు సారా ఊట పట్టుబడగా దానిని ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమంలో నగరి అర్బన్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మల్లికార్జున, వి.భాస్కర్, కార్వేటినగరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతప్ప, నగరి సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో నేర నియంత్రణ, అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో భాగంగా ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.



# 5 కేజీల సిలిండర్లపై అవగాహన




హెచ్‌పీ గ్యాస్ ఏజన్సీల ద్వారా నూతనంగా సరఫరా చేసే 5 కేజీల గ్యాస్ సిలిండర్లపై నిర్వాహకులు ఆదివారం వినియోగదారులకు అవగాహన ఏర్పరిచారు. పట్టణ పరిధి ప్రకాశం రోడ్డులో 5 కేజీల సిలిండర్లను ప్రదర్శనగా ఉంచి వినియోగదారులకు వాటిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా పీఆర్‌కేఆర్ ఏజన్సీకి యజమాని పాపసాని కేశవరెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల సౌకర్యార్థం 19 కేజీలు, 14 కేజీల సిలిండర్లతో పాటు 5 కేజీల సిలిండర్లు అందజేస్తామన్నారు. 5 కేజీల సిలిండర్లకు పాసుపుస్తకాలు అవసరం లేదని ఎక్కడైనా విహారయాత్రలకు వెళ్లేవారు, బ్యాచ్‌లర్స్‌గా ఉంటూ వంటచేసుకునేవారు ఈ సిలిండర్లను వినియోగించుకోవచ్చన్నారు.తమ ఏజన్సీ కార్యాలయం వద్ద ఈ సిలిండర్లు నిల్వ ఉంటాయని అవసరమైన వారు తీసుకోవచ్చని సూచించారు.

# కన్న బిడ్డను చూసేందుకు వెళుతూ.... మృత్యు ఒడిలోకి



## మోటార్ సైకిల్ ఢీకొన్న కారు.. మృతి చెందిన ఓ వ్యక్తి

కన్న బిడ్డను చూసేందుకని వెళ్లిన తండ్రి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. ఇటీవలే తండ్రి కావడంతో బిడ్డను చూసొద్దామని వెళ్తే విధికి కన్నెర్ర చేసింది. బిడ్డను చూడకుండానే అనంత లోకాలకు తీసుకుపోయింది. దీంతో ఆ ఇంట రోదనలు మిన్నంటాయి. వివరాల్లోకి వెళితే..

గజపతినగరం మండలంలోని మరుపల్లి సమీపాన గల ఓలా కంపెనీ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం రామభద్రపురం గ్రామానికి చెందిన చొక్కాకు శేఖర్ రావు (29) మండలంలోని గుడివాడ గ్రామం నుంచి మోటార్ సైకిల్ పై గజపతినగరం వైపు వస్తుండగా..

విజయనగరం నుంచి బొబ్బిలి వైపు వెళ్తున్న కారు స్థానిక ఓలా కంపెనీ వద్ద బలంగా ఢీకొంది. దీంతో ప్రేమ గాయాలైన శేఖర రావు గజపతినగరం ఏరియా ఆసుపత్రి 108 వాహనంలో తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విజయనగరం కేంద్ర ఆసుపత్రి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. ఇటీవల తండ్రి అయిన శేఖర్ తన కుమారుడిని చూసేందుకు మెంటాడ మండలం గుర్ల తమ్మి రాజుపేట గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. శేఖర్ కు భార్య ధనలక్ష్మి ఉన్నారు. తల్లి చొక్కాపూర్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# అత్తూరు...అగరం తారు రోడ్డుకు మహర్దశ



నింద్ర మండలంలోని అత్తూరు నుండి ఆగరంపేట తారు రోడ్డుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు ఎంపీపీ భాస్కర్ రెడ్డి అన్నారు అగరంపేట నుండి అత్తూరు కు వెళ్లే గ్రామీణ రోడ్డు ఎన్నో సంవత్సరాలుగా తారు రోడ్డుకు నోచుకోక గుంతల మయంగా వర్షాకాలంలో బురద మయంగా ఉండటంతో ఈ ప్రాంతంలో వెళ్లాలన్న ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యావారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు తారూ రోడ్డు నిర్మాణానికి గతంలో ప్రభుత్వాలకు విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి తారోడ్డ్నిర్మానానికి రూపాయలు 2.39 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని ప్రజలు కష్టాలు పేరనున్నట్లు తెలిపారు నిధులు మంజూరు చేసినందుకు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కు నాయకులు అత్తూరు అగరం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ఓటర్ల సమగ్ర ధృవీకరణ ప్రారంభం

## ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల పరిశీలన
## జూలై 14 వరకు ప్రత్యేక కార్యక్రమం

మండలంలో నేడు ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద ఓటర్ల సమగ్ర ధృవీకరణ ప్రక్రియ ప్రారంభం కానుందని తహసీల్దార్ తెలిపారు. ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితత్వంతోపారదర్శకంగా రూపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు) సమక్షంలో ఓటర్ల జాబితాలో నమోదైన వారి వివరాలను ధృవీకరించడంతో పాటు, కొత్త ఓటర్ల చేర్పు, వివరాల మార్పులు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించనున్నారు.ఈ ప్రత్యేక సర్వే కార్యక్రమం జూన్ 15 నుంచి జూలై 14 వరకు కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఓటర్లు తమ కుటుంబ సభ్యుల వివరాలు, అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకుని బీఎల్ఓలకు సహకరించాలని తహసీల్దార్ కోరారు.ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ప్రజలందరూ ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఏపీకి వర్ష సూచన.. పలు జిల్లాలకు హెచ్చరిక



దక్షిణ కోస్తాంధ్ర నుంచి తమిళనాడు వరకు అల్పపీడనం విస్తరించిందని, దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం పలు ప్రాంతాల్లో వర్షాలు పడతాయని ఆయన వెల్లడించారు.మన్యం, అల్లూరి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.అదేవిధంగా శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని వివరించారు. వర్షాలు, పిడుగులతో కూడిన ఉరుముల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. చెట్ల కింద, భారీ హోర్డింగుల సమీపంలో నిలబడటం సురక్షితం కాదని హెచ్చరించారు.

# నేడు యథావిధిగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

## కలెక్టర్ కె దినేష్ కుమార్



జిల్లా పరిధిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పీజీఆర్ఎస్ - గ్రీవెన్స్ మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు సోమవారం జూన్ 15న ఉదయం 10.30 గంటలకు రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేయడం జరిగింది. జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో పాటు రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల తహశీల్దార్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొంటారని పేర్కొన్నారు.ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా సమర్పించి పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు సులభంగా సేవలు అందించే లక్ష్యంతో మండల స్థాయిలో కూడా గ్రీవెన్స్ డే, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలు తమ ఫిర్యాదులను మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని, నమోదు చేసిన అర్జీల స్థితిని తెలుసుకోవడానికి మరియు ఇతర వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ సేవలు కూడా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, 9552300009 నంబర్‌కు తమ ఫిర్యాదులను పంపించవచ్చని పేర్కొన్నారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.

# వాల్మీకి ఉద్యోగ సంఘం బలోపేతానికి పిలుపు

## సమాజ సమస్యల పరిష్కారమే లక్ష్యం: టి.జీ సురేష్
## విద్యతోనే వాల్మీకి సమాజ అభివృద్ధి
## విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక కార్యాచరణ

వాల్మీకి సమాజ అభ్యున్నతికి, హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని ఏపీ.ఎం.ఏ.డబ్ల్యూ రాయలసీమ ఎనిమిది జిల్లాల మున్సిపాలిటీల వర్కింగ్ సెక్రెటరీ టి.జీ సురేష్ అన్నారు.గుంతకల్లు నియోజకవర్గ వాల్మీకి ఉద్యోగ సంఘ నూతన కార్యవర్గ ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... వాల్మీకుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ అంశంపై ప్రభుత్వాలు తగిన నిర్ణయం తీసుకోవాలని, ఈ విషయంలో ఉద్యోగ సంఘాలు, సామాజిక సంఘాలు కలిసి బలమైన కార్యాచరణతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.ఎస్టీ హోదా కోసం వాల్మీకి సమాజం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తోందని, వారి న్యాయమైన డిమాండ్లను విస్మరించడం సరైన విధానం కాదన్నారు. వాల్మీకుల సమస్యలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా వాటి పరిష్కారం కోసం అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు చేస్తామని తెలిపారు.ఉద్యోగ సంఘాలు కేవలం ఉద్యోగుల సంక్షేమానికే పరిమితం కాకుండా సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తిగా నిలవాలని టి.జీ సురేష్ సూచించారు. వాల్మీకి యువత విద్య, ఉద్యోగ అవకాశాల్లో ముందుకు రావాలని, విద్యార్థులకు అవసరమైన సహకారం అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు.వాల్మీకి విద్యార్థుల చదువులకు ప్రోత్సాహం అందించడం, ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించడం, వారికి అవసరమైన మార్గదర్శకత్వం ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు.వాల్మీకి ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండాలని కోరారు. కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సంఘాన్ని బలోపేతం చేసి ప్రతి వాల్మీకి కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.వాల్మీకుల హక్కుల విషయంలో ఇకపై మౌనం వహించే పరిస్థితి లేదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టి ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తామని టి.జీ సురేష్ ఘాటుగా పేర్కొన్నారు. వాల్మీకుల ఐక్యతే తమ బలం అని, అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఉద్యోగ సంఘ అధ్యక్షులు దాసరి గంగాధర్, రాష్ట్ర బీసీ ఉద్యోగ సంఘ అధ్యక్షులు పుట్టా శ్రీధర్, కందుకూరు రమణ, జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘ ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, సీనియర్ నాయకులు ఓబులేష్, మాచర్ల రామలింగం, విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి పిల్లలను స్కూల్‌కు పంపిస్తున్నారా?

**అమావాస్య, మంగళవారం సెంటిమెంట్‌తో కొందరు తల్లిదండ్రుల సందిగ్ధం**
**పాఠశాలలు నేటి నుంచి ప్రారంభం..**
**బుధవారం నుంచి పంపాలని భావిస్తున్న కొందరు పేరెంట్స్**

తెలంగాణలో వేసవి సెలవులు నిన్నటి తో ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు నేటి నుంచి పునఃప్రారంభం కానున్నాయి. దాదాపు రెండు నెలల విరామం అనంతరం విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. విద్యాశాఖ కూడా పాఠశాలల ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే పాఠశాలల ప్రారంభం సందర్భంగా కొందరు తల్లిదండ్రులు సెంటిమెంట్లు, సంప్రదాయ విశ్వాసాల కారణంగా పిల్లలను నేటి నుండి స్కూల్ కు పంపాలా వద్దా అనే సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తోంది. సోమవారం అమావాస్య రావడంతో కొత్త కార్యక్రమాలను ఈ రోజు ప్రారంభించడం మంచిది కాదనే అభిప్రాయంతో కొందరు తల్లిదండ్రులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని భావిస్తున్నారు. ఇక మరుసటి రోజు మంగళవారం కావడంతో ఆ రోజును కూడా కొత్త కార్యక్రమాలకు అనుకూలంగా పరిగణించరాదనే నమ్మకం కొందరిలో ఉంది. దీంతో బుధవారం నుంచి పిల్లలను పాఠశాలకు పంపాలని నిర్ణయించుకుంటున్నట్లు సమాచారం. మరోవైపు విద్యావేత్తలు, పాఠశాల యాజమాన్యాలు మాత్రం విద్యార్థులు మొదటి రోజు నుంచే తరగతులకు హాజరుకావాలని సూచిస్తున్నాయి.



విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యాంశాలు, పుస్తకాల పంపిణీ, ఇతర కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉండటంతో విద్యార్థులు హాజరు కావడం అవసరమని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు కొత్త విద్యా సంవత్సరానికి సిద్ధమవుతుండగా, కొందరు తల్లిదండ్రుల సెంటిమెంట్లు చర్చనీయాంశంగా మారాయి. అయితే ఎక్కువ మంది తల్లిదండ్రులు మాత్రం నేటి నుంచే పిల్లలను పాఠశాలలకు పంపేందుకు ఏర్పాట్లునేటి చేస్తున్నట్లు తెలుస్తోంది.

# స్వచ్ఛంద రక్తదాన సేవలకు గుర్తింపు
## డా. రాజేశ్వర్ రావుకు గవర్నర్ సత్కారం



రక్తదానం పట్ల సమాజంలో చైతన్యం కలిగిస్తూ, స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహిస్తూ విశిష్ట సేవలందించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెడ్ క్రాస్ శాఖ చైర్మన్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఓఎస్డీ డా. ఎస్.ఎం.రాజేశ్వర్ రావును తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సత్కరించి పురస్కారాలు అందజేశారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా లోక్ భవన్ లోని సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో భారత రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని గవర్నర్ ప్రారంభించారు. అనంతరం విశిష్ట సేవలందించిన వైద్యులు, అత్యధిక సార్లు రక్తదానం చేసిన దాతలు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, అలాగే కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద భారత రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖకు విశేష సహకారం అందించిన సంస్థల ప్రతినిధులను గవర్నర్ సత్కరించి పురస్కారాలు అందజేశారు. స్వచ్ఛంద రక్తదానోద్యమంలో ప్రజలను భాగస్వాములను చేయడంలో, అవగాహన కల్పించడంలో డా. రాజేశ్వర్ రావు చేస్తున్న కృషికి గాను, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖ ఆయనను "హయ్యెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు2026"కు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా గవర్నర్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. డా. రాజేశ్వర్ రావు నాయకత్వంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెడ్ క్రాస్ శాఖ చేపట్టిన సేవా కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. 2023 మార్చి నుంచి 2026 మే వరకు 113 రక్తదాన శిబిరాలను నిర్వహించి 8,279 యూనిట్ల రక్తాన్ని సేకరించగా, ఆ రక్తం తలసేమియా, క్యాన్సర్ రోగులకు ఎంతో ఉపయోగపడింది. అలాగే 467 ఉచిత వైద్య శిబిరాల ద్వారా 24,142 మందికి పైగా వృద్ధులు, దివ్యాంగులు, గిరిజన ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడేందుకు 20 సీపీఆర్, ఫస్ట్ ఎయిడ్ శిక్షణ కార్యక్రమాల ద్వారా 1,865 మందికి శిక్షణ కల్పించారు. శామీర్‌పేటలో వృద్ధుల కోసం 'ప్రణామ్' డే కేర్ సెంటర్, బోయిన్‌పల్లిలో మిస్రీలాల్ మంగీలాల్ మాతా-శిశు ఆసుపత్రిని నిర్వహిస్తూ పేద కుటుంబాలకు ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చారు. వీటితో పాటు టీబీ ముక్త్ అభియాన్, ఆయుష్మాన్ భారత్ పథకం నమోదు, వరద బాధితులకు సహాయక చర్యలు, యువ రెడ్ క్రాస్ వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్, శాంతిభద్రతల విభాగం డైరెక్టర్ జనరల్ మహేష్ భగవత్, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ శాఖ ప్రధాన కార్యదర్శి, సీఈఓ ప్రొఫెసర్ శ్రీరాములు, ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి శశికిరణాచారి, లార్విన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ విహార్, సీఈఓ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాడిపత్రిలో హెచ్‌ఆర్‌ఏజే సంస్థ చైర్మన్ నందం నరసింహారావుకు ఘన స్వాగతం

**ప్రజల హక్కుల పరిరక్షణే సంస్థ ప్రధాన లక్ష్యం చైర్మన్ నందం నరసింహారావు**
**సంస్థ బలోపేతానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలి: నందం నరసింహారావు**

అనంతపురం జిల్లా తాడిపత్రికి విచ్చేసిన హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ (హెచ్‌ఆర్‌ఏజే) సంస్థ చైర్మన్ నందం నరసింహారావుకు సంస్థ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి, స్టేట్ కన్వీనర్ గుత్తా భాస్కర్ నాయుడు, అడ్వకేట్ ఫరీదా, మంగపట్నం శ్రీనివాసులు, కదిరి శ్రీకాంత్ రెడ్డి, మహీధర్ రెడ్డి, జయకృష్ణ, మురళీకృష్ణ, కుళ్లాయప్ప, రామతులసి, విజయలక్ష్మి, పద్మజ, జయశ్రీ తదితరులు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నందం నరసింహారావు మాట్లాడుతూ.....మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాలు, బాధిత ప్రజలు తమ హక్కులను పొందేందుకు సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. హెచ్‌ఆర్‌ఏజే సంస్థ కేవలం ఒక సంస్థగా కాకుండా ప్రజలకు న్యాయం అందించేందుకు పనిచేసే వేదికగా ఎదగాలని ఆకాంక్షించారు. సభ్యులు గ్రామస్థాయి నుంచి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపించాలని సూచించారు. సంస్థ విధివిధానాలు, నియమ నిబంధనలు, భవిష్యత్ కార్యాచరణపై సభ్యులకు చైర్మన్ వివరించారు. ప్రతి సభ్యుడు క్రమశిక్షణతో పనిచేస్తూ సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కొత్తగా సంస్థలో చేరిన సభ్యులకు అలాట్మెంట్ లెటర్లు, గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి, అడ్వకేట్ ఫరీదా, స్టేట్ కన్వీనర్ గుత్తా భాస్కర్ నాయుడులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు హెచ్‌ఆర్‌ఏజే సభ్యులు పాల్గొని సంస్థ అభివృద్ధికి తమ సహకారం అందిస్తామని తెలిపారు.




# పాఠశాలల పునఃప్రారంభానికి సర్వం సిద్ధం :
## విద్యార్థుల అభ్యసన, భద్రతపై ప్రత్యేక దృష్టి

202627 విద్యా సంవత్సరానికి సంబంధించి సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో కూకట్‌పల్లి మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు మండల విద్యాధికారి రవీందర్ రాజు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, విద్యా సంవత్సరానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌ను ఇప్పటికే పాఠశాల స్థాయికి చేరవేసి, జూన్ 15 నుంచే పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వం 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు మాత్రమే కాకుండా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కూడా వర్క్‌బుక్స్‌ను అందించనుంది. అలాగే నూతన డిజైన్లతో రూపొందించిన యూనిఫామ్‌లను త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్, పాలు పంపిణీ కార్యక్రమం తొలి దశలో కూకట్‌పల్లి మండలంలోని మూడు పాఠశాలలు ఎంపికయ్యాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్‌పల్లి, మండల ప్రాథమిక పాఠశాల (బాలికలు), మండల ప్రాథమిక పాఠశాల (బాలురు)లో జూన్ 15 నుంచి విద్యార్థులకు అల్పాహారం, పాలు అందించనున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, మధ్యాహ్న భోజన నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సౌకర్యాలకు ఎలాంటి లోటు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థుల నమోదు (ఎన్రోల్మెంట్) పెంపుతో పాటు వారి అభ్యసన సామర్థ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కూడా మండల విద్యాధికారి హెచ్చరిక జారీ చేశారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలు లేదా అదనపు తరగతులు నిర్వహించరాదని, ప్రతి విద్యాసంస్థ విద్యార్థుల చైల్డ్ సేఫ్టీ, భద్రతా ప్రమాణాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యంగా అన్ని విద్యాసంస్థలు పనిచేయాలని ఆయన సూచించారు.



# అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్‌లో ఘనంగా కాన్ఫ్లూయెన్స్ అలుమ్ని మీట్2026







అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన "కాన్ఫ్లూయెన్స్ అలుమ్ని మీట్2026" కార్యక్రమం ఆదివారం గుంతపల్లి లోని అవంతి ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో అత్యంత వైభవంగా జరిగింది. పలువురు ప్రముఖులు, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ వి.కామాక్షి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల విజయాల్లో అలుమ్ని పాత్ర ఎంతో కీలకమని అన్నారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడం ద్వారా ప్రస్తుత విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ సి.కృష్ణమోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అలుమ్ని మీట్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు, పూర్వ విద్యార్థుల అనుభవాల పంచిక, అవార్డుల ప్రదానం, విద్యార్థులతో పరస్పర చర్చలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పూర్వ విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం చివర్లో అతిథులు, పూర్వ విద్యార్థులు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో అలుమ్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని యాజమాన్యం వెల్లడించింది. అవంతి కుటుంబ బంధాన్ని మరింత బలోపేతం చేసిన ఈ అలుమ్ని మీట్ విజయవంతంగా ముగిసింది.

జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం. ప్రియాంక, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఐ. శ్రవణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఎం.వి.ఎస్.ఎస్. నందీశ్, హెచ్‌ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై. జయప్రద కార్యక్రమంలో పాల్గొని పూర్వ విద్యార్థులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హెచ్.వి. శేష తల్ప సాయి, సైంటిఫిక్ టెక్నలాజికల్ అండ్ రీసెర్చ్ అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఉమాపతి రెడ్డి, సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజ్ కమల్, క్యాంపస్ ఇన్‌చార్జ్ బోస్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బస్తీ లోని పేద ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలి :
## వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. పుట్ల శ్రీనివాస్

**వైద్యాధికారులు సమయాపాలన పాటించాలి**
**చింతబావి బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ**

బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మెట్టుగూడ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని చింతబావి బస్తీ దవాఖానను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, వివిధ రికార్డులు, ఔషధాల లభ్యత, అలాగే దవాఖాన లోని పరిశుభ్రత అలాగే పరిసర ప్రాంతాలను పరిశీలించారు. తనిఖీ అనంతరం సిబ్బందికి సమయపాలన పాటించాలని, అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, దవాఖాన ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఆరోగ్య సేవలు మరింత మెరుగుపరిచి బస్తీ దవాఖాన పరిధిలోని పేద ప్రజలకు అన్ని రకాల ఆరోగ్య సేవలు, పరీక్షలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీధర్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కానోయీ లో పతకాలు సాధించిన తెలంగాణ

రాయపూర్ లో 12 నుండి 14 జూన్ వరకు జరిగిన 36వ కానోయీ స్ప్రింట్ జూనియర్, సబ్ జూనియర్ నేషనల్ ఛాంపియన్ షిప్ లో 500 మీటర్ల కానోయీ విభాగంలో సింగిల్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన జాస్విక, 500 మీటర్లు విభాగంలో సిల్వర్ మెడల్ సాధించిన తెలంగాణ క్రీడాకారిణిలు జాస్విక, అనూష. స్పోర్ట్స్ అథారిటీ కోచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొందుతున్న ఈ క్రీడాకారునిల విజయం పట్ల రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్, తెలంగాణ స్పోర్ట్స్ పార్టీ చైర్మన్ శివసేనరెడ్డి, ఎండి డాక్టర్ సోనీ బాల దేవిలు అభినందనలు తెలియజేశారు.



# వైద్య, ఆరోగ్య శాఖ లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా పోస్టుల భర్తీకి ఆహ్వానం

మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

1) ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ బస్తిదావఖానా కార్యక్రమం కింద మెడికల్ ఆఫీసర్ పోస్టులు 4.

**అర్హతలు..** ఎంబీబీఎస్ పూర్తి చేసి తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి.

**వయోపరిమితి: 18 నుండి 44 సంవత్సరాలు.**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయో సడలింపు వర్తిస్తుంది.

దరఖాస్తుల స్వీకరణ 15-06-2026,ఉదయం 11 గం. నుండి 2 గం వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ.స్థలం: జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, ఎఫ్ 1, ఐడిఓసి భవనం, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా లోని అంతాయిపల్లిలో.

2)ఆరోగ్య మిత్ర పోస్టులు 26 ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన.

**అర్హతలు..**

ఏదైనా డిగ్రీతో పాటు డి సి ఏ అర్హత.

కనీసం 2 సంవత్సరాల పని అనుభవం.

మేడ్చల్‌మల్కాజిగిరి, వికారాబాద్, రంగారెడ్డి లేదా హైదరాబాద్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు మాత్రమే అర్హులు.

దరఖాస్తు విధానం అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

దరఖాస్తుల స్వీకరణ తేదీలు: 15-06-2026 నుండి 19-06-2026 వరకు.ప్రతిరోజు ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు. దరఖాస్తుల సమర్పణ స్థలం: జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, ఎఫ్ 1, ఐడిఓసి భవనం, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా లోని అంతాయిపల్లిలో అభ్యర్థులు పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారంతో పాటు అవసరమైన ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులు, రూ.500 డిమాండ్ డ్రాఫ్ట్‌ను "ఙఙరతీఅఙ వీవసఙఋౢశ్రీ & నఋశ్రీష్ట్ర ాటటఅఙవతీ, వీవసఙఙ్ఘశ్రీ-ఙఙశ్రీఙఙయస్త్రఅతీఅ ఙఙరతీఅఙ" పేరున సమర్పించవలెను. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోలెను.

# కేయూ లో మెగా రక్తదాన శిబిరం విజయవంతం





### రక్తదానం చేద్దాం నిండు ప్రాణాన్ని రక్షిద్దాం

### ఆర్డీఓ వెంకన్న, కే.యూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్

లెజెండరీ కేయూ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం కేయూ వాకర్స్ గ్రౌండ్ లో రెడ్ క్రాస్ సొసైటీ, హన్మకొండ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పరకాల ఆర్డీవో వెంకన్న, కేయూ పాలకమండలి సభ్యులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.చిర్ర రాజు గౌడ్ పాల్గొని మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ చిర్ర రాజు మాట్లాడుతూ రక్తదానం చేద్దాం ఒక ప్రాణాన్ని కాపాడుదాం నినాదంతో యువత ముందుకు వచ్చి వచ్చి రక్తం ఇవ్వాలని పిలుపునిచ్చారు. లెజెండరీ కేయూ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు 52 మంది పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ బొనగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని,

రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఒక్కరూ రక్తం దానం చేసి, ప్రాణ దాతలుగా సొసైటీ లో ఆదర్శవంతులుగా నిలవాలని పిలుపిచ్చారు.

ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ బూర రాజగోపాల్ గౌడ్, అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అర్షం సదానందం, ఉపాధ్యక్షుడు తుపాకుల రవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పస్తం అనిల్, నామసాని నాగరాజు యాదవ్, బండారి వేణు, ఏరుకొండ పవన్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇన్చార్జ్ మంత్రి చేతుల మీదుగా అల్పాహార పథకం ప్రారంభం

### విద్యాశాఖ అధికారి యాదయ్య

### మొదటి దశలో 45 పాఠశాలలలో మొత్తం 12,437 విద్యార్థులకు అల్పాహారం అందించనున్నారు

### విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ



జిల్లాలో రేపటినుండి ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అల్పాహారం పథకం జిల్లాలోని మొదటి దశ లో భాగంగా 45 ప్రభుత్వ పాఠశాలలలో అమలు చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ రాజ్ భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. మన్నా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అమలు చేయనున్న ఈ పథకం మొదటి దశలో 45 పాఠశాలలలో మొత్తం 12,437 విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో డ్రాపౌట్ శాతం తగ్గించే దిశగా మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహార పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందులో భాగంగా ఉదయం విద్యార్థులకు అందించే అల్పాహారం మెనూ లోని మిల్లెట్ ఇడ్లీ సాంబార్, మిక్స్ వెజ్ కుర్మాతో పూరీ, చట్నీతో బోండా, ఉక్మా చట్నీ అలాగే దోస అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నేడు జిల్లాలోని 672 ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, అలాగే నోట్ పుస్తకాలు అందించనున్నట్లు విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# జగద్గిరిగుట్ట మహా ఆది జాంబవ దేవాలయం కమిటీ అధ్యక్షులుగా ఎర్ర యాకన్న





మహా ఆది జాంబవ దేవాలయ కమిటీ వ్యవస్థాపకులు ఏసురత్నం, ఎర్ర సైదులు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా ఎర్ర యాకన్నా, ఉపాధ్యక్షులుగా వల్లూరి బాబు, డి.రాములు, వర్కింగ్ అధ్యక్షులుగా అల్వాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా చిప్పలపల్లి బాబురావు, కోశాధికారిగా వెంకటేష్, సలహాదారులుగా ఉమా మహేష్, దప్పు రామస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి జగద్గిరిగుట్ట డివిజన్ లోని మహా ఆది జాంబవ దేవాలయం కమిటీ అధ్యక్షులు ఎర్ర యాకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహా ఆదిజాంబవ కమిటీ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి కొరకు సహాయ శక్తులుగా పనిచేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూర్తిస్థాయి కమిటీ ఉపాధ్యక్షులుగా ముఖేష్, రామకృష్ణ, డి రాములు, సహాయ కార్యదర్శులుగా శోభన్ బాబు, తంతాలపల్లి ప్రవీణ్, డి బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉపేందర్, జాయింట్ సెక్రటరీలుగా పోతరాజు సోమన్న, రాజు, ఎర్ర అయిపతి, ప్రజా సంబంధాల అధికారిగా దౌపాటి రమేష్ సభ్యులుగా చెవిటి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పికిల్‌బాల్ చాంపియన్‌షిప్‌లో సోనీ బాలాదేవికి స్వర్ణం

కొంపల్లి లోని పికిల్ బాల్ హబ్ వేదికగా నిర్వహిస్తున్న 2వ సౌత్ జోన్ పికిల్‌బాల్ చాంపియన్‌షిప్2026లో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.సోనీ బాలాదేవి, ఐఎఫ్ఎస్ 50+ మహిళల సింగిల్స్ విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారు. టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన సోనీ బాలాదేవి సెమీఫైనల్లో మాధవిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. అనంతరం జరిగిన తుదిపోరులో దీప్తి బాలన్‌ను ఓడించి విజేతగా నిలిచారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు నిర్వహిస్తూనే స్వయంగా క్రీడల్లో పాల్గొని జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించడం అభినందనీయమని పలువురు క్రీడా ప్రముఖులు పేర్కొన్నారు. డాక్టర్ సోనీ బాలాదేవి సాధించిన ఈ విజయం యువ క్రీడాకారులు, ఉద్యోగులు, అధికారులు, మహిళలు సహా అన్ని వర్గాల క్రీడాభిమానులకు స్ఫూర్తిదాయకమని, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. క్రీడల పట్ల అంకితభావం, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చనే సందేశాన్ని ఆమె మరోసారి చాటిచెప్పారని వారు అభిప్రాయపడ్డారు.




# ఘనంగా పెద్దపల్లి జిల్లా గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) 1975 పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు 500 పైగా సాధించిన సుమారు 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం పెద్దపల్లి జిల్లాలోని సాయి లీల రెసిడెన్సి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ విధ్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, మేము చదువుకుంటున్న రోజుల్లో ఎలాంటి సౌకర్యాలు గానీ, ఆధాయవనరులు గానీ సరిగా ఉండేవి కావు. 10 వ తరగతి చదివే వాళ్ళకి 10 వ తరగతి తర్వాత ఏ కోర్సులు ఉంటాయో, ఏ కోర్సు తీసుకోవాలో తెలిసేది కాదు అని, ఎవరు తెలియచేసేవారు కూడా చాలా తక్కువ అని, కానీ ఈ నాడు 5వ తరగతి వాళ్లకు కూడా పై చదువుల గురించి కొంతైనా అవగాహన ఉంటుంది, కాబట్టి మీకు నచ్చిన కోర్సు తీసుకుని చదివితే ఎంత కష్టమైన ఇష్టంగా చదువుకుని మీగమ్యాన్ని చేరుకుంటారు. మీరు పెద్ద పెద్ద గోల్స్ పెట్టుకుని ప్రయత్నిస్తే మీకు సాధ్యం కానిది ఏది లేదని తెలిపారు. అనంతరం కార్యక్రమం లోనే నూతనంగా ఎన్నుకోబడిన గౌడ ప్రజాప్రతినిధులను రామగుండం నుండి బాలసాని తిరుపతి గౌడ్, మంథని మునిసిపల్ నుండి మాచిడి రాజు గౌడ్ లను సన్మానించారు. ఇందులో భాగంగా మొదటగా టాప్ ఐదుగురికి 589, 585, 583, 583, 576, 571 మార్కులు సాధించిన 5 మంది, మరో 20 మంది విద్యార్థినీ విద్యార్థి విద్యార్థులకు నగదు పురస్కారం, మెడల్, మెమెంటో, ప్రశంశా పత్రం తోపాటు శాలవా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని సత్యనారాయణ గౌడ్, ముద్దగొని రామ్మోహన్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ యల్మకంటి మీరయ్య గౌడ్, కరీం నగర్ జిల్లా అధ్యక్షులు అమరగాని నరసయ్య గౌడ్, పెద్దంపేట్ శంకర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంద రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్, కోశాధికారి కొక్కిసా దేవేందర్ గౌడ్, ఉపాధ్యక్షులు బాలసాని స్వామి గౌడ్, గాదర్ల కొమరయ్య గౌడ్, ముక్కెర రాజయ్య గౌడ్ , బెందే నాగభూషణం గౌడ్, తదితర జిల్లా గోపా బాధ్యులు పాల్గొన్నారు.



# భారీగా డిఫెన్స్ బాటిల్స్ పట్టివేత

– హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ పోలీసులు డి ఆర్ డి సి అపోలో హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో 29 డిఫెన్స్ బాటిల్స్ ను పట్టుకున్నారు. రంగారెడ్డి డివిజన్లో మల్కాజ్గిరి ప్రాంతంలో జాలపురం బాలకృష్ణ వినోబా నగర్ వద్ద 20 డిఫెన్స్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు.



# 1.345 కేజీల గంజాయి పట్టివేత



– మేడ్చల్ మల్కాజ్గిరి ప్రాంతంలోని టీజి ఆర్టీసీ అంబేద్కర్ నగర్, జవహర్ నగర్ లలో గంజాయి అమ్మకాలు జరుగుతున్న అనే సమాచారం మేరకు మేడ్చల్ మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో1.345 కేజీల గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో షేక్ సల్మాన్ (25), చేమంగుల రఘు (24), మరి పెళ్లి మహేష్ (23) అరెస్ట్ చేశారు. వీరిని మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

# 710 గ్రాముల గంజాయి పట్టివేత

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని శిష్ కళాశాల సాకేత్ రోడ్డు ఈసీ ఐఎల్ కాప్రా లో ఎక్సైజ్ పోలీసులు 710 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో సయ్యద్ షకీల్ (23), మహమ్మద్ ఫసి యుద్దీన్ లను అరెస్ట్ చేశారు. వీరిని మల్కాజ్గిరి ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com